ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

5

ఆదివారం 28 ఏప్రిల్ 2024





యువ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా



ఓటేద్దాం.. వేయిద్దాం..

- 3కే వాక్‌లో నినదించిన యువత
- కర్తవ్యంగా భావించి ఓటింగ్‌లో పాల్గొనాలి : ముఖేష్ కుమార్ మీనా



మొదటి సారి ఓటు వినియోగించుకునే విద్యార్థినులు

గుంటూరు(తూర్పు), ఏప్రిల్ 27: ఓటు వేద్దాం.. వేయిద్దాం. ఓటు వేయండి గళం వినిపించండి.. ఓటు విలువ తెలుసుకో.. మంచి నేతను ఎన్నుకో. ఓటు విలువ తెలుసుకో.. తలరాతను మార్చుకో. ప్రలోభాల ఓటు.. ప్రగతికి చేటు.. అంటూ యువత నినదించింది. ఓటరు అవగాహన కోసం లెట్స్ ఓట్ సంస్థ, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా గుంటూరులో 3కే వాక్ నిర్వహించింది. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్న యువత పెద్దసంఖ్యలో ఈ 3కే వాక్‌లో ఉత్సాహంగా పాల్గొంది. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుంచి 3 కే వాక్‌ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా ప్రారంభించారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద ప్రారంభమైన ఈ నడక మదర్ థెరిస్సా విగ్రహం, కొరిటెపాడు, ఐటీసీ హోటల్ మీదగా తిరిగి ఎన్టీఆర్ స్టేడియం వరకు సాగింది. అంతకుమందు ఓటు వినియోగంపై యువత చేత రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేయడానికి మే 13న యువ ఓటర్లు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా మిగిలిన వారితో కూడా ఓటు వేయించేలా కృషి చేయాలని యువతకు సూచించారు. ఓటరు అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తున్న లెట్స్ ఓట్ సంస్థ నిర్వాహకులను అభినందించారు.

ఓటింగ్‌పై అవగాహన..

రాష్ట్రంలో పోలింగ్ నమోదు శాతం గణనీయంగా పెంచేందుకు జిల్లాల వారీగా ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ముఖేష్‌కుమార్‌మీనా తెలిపారు. మధ్య తరగతి, ఉన్నత మధ్య తరగతి వర్గాలకు చెం దిన వారు ఓటు హక్కు వినియోగించుకునేలా వారు నివసిస్తున్న ప్రాంతాల్లోని వెల్ఫేర్ అసోసియేషన్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో వైజాగ్, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతి నగరాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉందని ఆయా ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన యువతి, యువకులు 43,500 మందిని ఓటర్లుగా నమోదు చేశామన్నారు. వీరందరూ ఓటు వేయడంతో పాటు వారి కుటుంబసభ్యులు, స్నేహితులు కూడా ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద లైన్లలో నిల్చోవాలన్న కొద్దిపాటి నిర్లిప్తత వల్ల ఓటు విని యోగంలో ఆసక్తి చూపడం లేదన్నారు. వారం దరిలో ఓటుపై అవగాహన కల్పించి, ఓటింగ్‌లో పాల్గొనేలా యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. జేసీ రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ చేకూరి కీర్తి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పెద్ది రోజా, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కే రాజ్యలక్ష్మి, ఆర్డీవో శ్రీకర్, లెట్స్ ఓట్ గుంటూరు చాప్టర్ కన్వీనర్ ప్రొఫెసర్ కే మాలకొండయ్య, కో ఆర్డినేటర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



3కే వాక్‌లో మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే విద్యార్థులు

రేపల్లెను.. తీర్చిదిద్దుతా

- ఉత్తమ నియోజకవర్గంగా మారుస్తా
- వైసీపీ పాలనలో తీరంలో అభివృద్ధి శూన్యం
- ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం
- ఆంధ్రజ్యోతితో రేపల్లె అభ్యర్థి అనగాని సత్యప్రసాద్



రేపల్లె, ఏప్రిల్ 27: విస్తారమైన సముద్ర తీరం.. కృష్ణమ్మ నది.. సిరులు పండే వ్యవసాయ భూములు.. నిజాంపట్నం హార్బర్.. ఆక్వా రంగం.. ఇలా విస్తారమైన అవకాశాలతో అభివృద్ధికి కేంద్రంగా రేపల్లె ఉండాలి. కానీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రేపల్లె నియోజకవర్గం వెనకబడింది. అభివృద్ధికి నోచుకోక ఎక్కడ సమస్యలు అక్కడ ఉన్నాయి. రోడ్లు, డ్రెయిన్లు, తాగునీరు తదితర సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఈ పరిస్థితుల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నియోజకవర్గాన్ని ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా.. అని కూటమి తరపున రేపల్లె నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆంధ్రజ్యోతికి తెలిపారు. నియోజకవర్గానికి సంబంధించి ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. కృష్ణానదిపై చెక్‌డ్యామ్‌లు నిర్మిస్తామని శంకుస్థాపనలు చేసిన ముఖ్యమంత్రి కనీసం ఒక్క రాయి కూడా పేర్చిన పరిస్థితి లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గంలో ఏగ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, వారు చూపే ప్రేమ, ఆదరాభిమానాలు మరువలేనివని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురైన నియోజకవర్గం, ప్రజా సమస్యలపై పాలకుల నిర్లక్ష్యం, ప్రజల ఇబ్బందులు తదితర అంశాలకు సంబంధించి ఆయన మాటల్లోనే..

అనగాని హామీలు...

- నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధి
- చివరి భూముల వరకు సాగునీరు అందించేలా కాల్వల మరమ్మతులు
- రైతులకు గిట్టుబాటు ధర
- కుళాయిల ద్వారా ఇంటింటికి తాగునీరు
- రేపల్లె పట్టణంలో 100 పడకల ఆస్పత్రి నిర్మించి అందరికీ వైద్యసేవలు
- టిడ్కో గృహాల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ
- ఆక్వా పార్కు ఏర్పాటుతో పాటు రొయ్యల ఎగుమతులు, దిగుమతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

రైతులను ఆదుకోలేదు..

రేపల్లె వ్యవసాయ ఆధారిత నియోజకవర్గం. ఇక్కడ రైతులు లక్ష ఎకరాలకు పైనే వరి సాగు చేస్తున్నారు. పంట కాల్వల్లో పూడికలు తీయడం, కాల్వకట్టలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని పండించిన పంటను అమ్ముకుందామంటే రైతులకు గిట్టుబాటు ధర దక్కక నానా అవస్థలు పడుతున్నారు. అధిక వర్షాలతో రెండేళ్లుగా రైతులు నష్టపోతే నేటికి నష్టపరిహారం అందించిన దాఖలాలు లేవు.

ఐదేళ్లుగా నిర్లక్ష్యం..

వైసీపీ ఐదేళ్ల పాలనలో రేపల్లె నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైంది. రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లో రహదారులు, సాగునీటి కాల్వల గురించి పట్టించుకోలేదు. కృష్ణానది చెంతనే ఉన్నా తాగునీరు, సాగునీటి సమస్యలో అటు రైతులు, ఇటు ప్రజలు అల్లాడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రమాదకరంగా కరకట్ట ఉన్నా కనీస మరమ్మతులపై పాలకులు ఆలోచన చేయలేదు. ఇక మత్స్యసంపద ఎగుమతులు ఆక్వారైతులకు ప్రభుత్వం మేలు చేయలేదు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతన్నలను ఆదుకోలేదు. టీడీపీ హయాంలో రేపల్లెలో 1600 టిడ్కో గృహాలు మంజూరైతే వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పనులు ఆపేసింది. ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరాయి. లబ్ధిదారులు వేలాది రూపాయలు చెల్లించి నష్టపోయారు.

తాగునీరు అందించలేకపోయారు..

కృష్ణానది చెంతనే ఉన్నా నియోజకవర్గంలోని రేపల్లె మున్సిపాలిటీతో పాటు గ్రామాల్లోని ప్రజలకు తాగునీరు కూడా అందించలేని పరిస్థితి వైసీపీ పాలనలో ఉంది. వేసవిలో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోకుండా తాత్కాలికంగా హడావుడితో సరిపుచ్చారు. చెరువుల్లో నీటిని నింపిన పరిస్థితి కూడా లేదు.నెలకు రూ.1500 పైనే చెల్లించి ప్రజలు తాగునీటి అవసరాలు తీర్చుకోవాల్సిన దుస్థితి నెలకొందంటే వైసీపీ పాలన ఏవిధంగా ఉందో తెలుసుకోవచ్చు.

ప్రజా స్పందన

ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గంలో ప్రజల స్పందన బాగుంది. వైసీపీ ఐదేళ్ల పాలనతో ప్రజలు విసిగిపోయారు. జగన్ పథకాల రూపంలో రూ.15 వేలు ఇచ్చి రూ.20 వేలు వసూలు చేస్తున్నారని ప్రజలకు అర్థమైంది. ఎక్కడికక్కడ ప్రజలు అన్ని వర్గాల వారు ప్రభుత్వం మార్పు కోరుతున్నారు. అన్ని సామాజిక వర్గాల నుంచి సానుకూలంగా స్పందన ఉంది. ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొని సంఘీభావం తెలుపుతున్నారు. టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజలకు అండగా ఉంటాం.

కలగానే జగన్ హామీలు..

గత ఎన్నికల సమయంలో ప్రతిపక్ష హోదాలో నియోజకవర్గంలో పర్యటించిన జగన్ తీరప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఎన్నో హామీలు ఇచ్చారు. అయితే వాటిలో ఇప్పటికి ఒక్కటి కూడా అమలు చేయలేదు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత కృష్ణానదిపై చెక్‌డ్యామ్ నిర్మాణానికి వర్చువల్‌గా శంకుస్థాపన చేసి మూడేళ్లు అవుతుంది. అయితే ఇంతవరకు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి సంబంధించి ఒక్క రాయి కూడా పేర్చిన దాఖలాలు లేవు. చెక్‌డ్యామ్ నిర్మించి లక్ష ఎకరాలకు నీరు అందిస్తామని హామీ కలగానే మిగిలింది. పొలాలు ముంపును నివారించేందుకు కరకట్టను బలపరుస్తామన్న హామీ ఐదేళ్లుగా ఆచరణలోకి రాలేదు. రేపల్లెలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం, ఆక్వా పార్కు ఏర్పాటు హామీలు ప్రకటనలకే పరిమితమయ్యాయి. రూ.420 కోట్లతో నిజాంపట్నం హార్బర్‌ను అభివృద్ధి చేస్తామని 20 శాతం కూడా పనులు చేయలేదు. ఆక్వాకు గతంలో యూనిట్‌కు రూ.1.50 చెల్లిస్తుంటే దానిని మార్చి వాడకాన్ని బట్టి శ్లాబ్‌లతో చార్జీలు పెంచి సాగుదారులపై జగన్ ప్రభుత్వం అధికభారం మోపింది. నియోజకవర్గంలో రొయ్యల ఎగుమతులకు కనీస వసతి కల్పించలేకపోయారు.

కార్మిక.. సంక్షామం!

రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం చూడాల్సిన కార్మిక శాఖ కార్మికులకు కనీసమాత్రంగా కూడా భరోసా ఇవ్వలేకపోతోంది. పని ప్రదేశంలో, నిత్య జీవితంలో కార్మికులు ఎదుర్కొనే చిన్న సమస్యలు కూడా పరిష్కరించలేని దీనావస్థకు చేరింది. కార్మికుల న్యాయమైన కోర్కెలు, డిమాండ్లను కూడా పరిష్కరించలేనంతగా కార్మికశాఖ నిర్వీర్యమై పోయింది. ఇదంతా ఒక ఎత్తైతే కార్మికులు దాచుకున్న కష్టార్జితాన్ని కూడా దారి మళ్లించి కార్మికులకు తీరని అన్యాయం చేస్తోంది. దీంతో కార్మికులు ఆ శాఖపై విశ్వాసాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.



- కనీస మాత్రంగా భరోసా ఇవ్వని కార్మిక శాఖ
- తీవ్ర ఇబ్బందుల్లో నిర్మాణరంగ కార్మికులు
- కార్మికుల కష్టార్జితాన్ని కొల్లగొట్టిన రాష్ట్ర ప్రభుత్వం
- రూ.15 కోట్ల విలువ చేసే క్లైములు పెండింగ్
- అయినప్పటికీ ప్రీమియం వసూళ్లు చేస్తున్న అధికారులు
- కరోనా సాయానికి మొండిచేయిచ్చి వంచించిన జగన్



గుంటూరు, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలో 6 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. గత నాలుగేళ్లుగా పనులు లేక, బతుకుదెరువు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమల్లోకి తెచ్చిన నూతన ఇసుక విధానం వీరి పొట్ట గొట్టింది. ఫలితంగా ఇసుక కొరత, ఆకాశాన్నంటిన ఇసుక ధరలతో నిర్మాణాల వేగం తగ్గింది. దీంతో చాలామంది పనికోల్పోయారు. 2019 డిసెంబరులో రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానుల అంశాన్ని తెరమీదకు తేవడంతో జిల్లావ్యాప్తంగా నిర్మాణాలు ఎక్కడివి అక్కడే ఆగిపోయాయి. ఫలితంగా లక్షలాదిమంది పనులు కోల్పోయారు. ఆ వెంటనే వచ్చిన కరోనా కార్మికులను కోలుకోలేనంతగా దెబ్బతీసింది. మూడు దశల్లో వచ్చిన కరోనా కారణంగా కార్మికులు 2022 వరకూ పనులు కోల్పోయారు. సమాజమంతా కరోనా కష్టాల నుంచి బయట పడినప్పటికీ నిర్మాణ కార్మికులను వీడలేదు. నిర్మాణాలకు అవసరమయ్యే ఇనుము, సిమెంటు, ఇసుక, కలప, రంగుల ధరలు ఆకాశాన్నంటడంతో జిల్లాలో ఎవరూ కొత్త నిర్మాణాల జోలికి పోలేదు. దీంతో గడిచిన మూడున్నరేళ్లుగా కార్మికులు తీవ్ర ఇబ్బందులతో సతమతమవుతున్నారు.

పథకాన్ని నీరుగార్చిన జగన్‌రెడ్డి

నిర్మాణరంగ కార్మికుల ఒత్తిడితో 2007 వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ఏ ర్పాటు చేసింది. ఈ బోర్డు ద్వారా కార్మికుల దినసరి కూలీ ల్లోంచి కొంత మొత్తం తీసుకుని సంక్షేమ బోర్డులో జమ చేస్తారు. గుంటూరు జిల్లాలో ఉన్న 6 లక్షల మంది కార్మికులు దాదాపు రూ.90 కోట్లు ఈ బోర్డులో తమ కష్టార్జితాన్ని జమ చేశారు. కాగా రాజశేఖర్‌రెడ్డి కుమారుడైన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసింది. పదిహేనేళ్లుగా కార్మికులు తమ కష్టార్జితం నుంచి జమ చేసిన రూ.830 కోట్లను దారి మళ్లించింది. ఫలితంగా సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు అంద వలసిన సంక్షేమ కార్యక్రమాలన్నీ పూర్తిగాఆగి పోయాయి.

నాలుగేళ్లుగా క్లెయిమ్‌లు పెండింగ్

ఉమ్మడి గుంటూరు జిల్లాలో గడిచిన మూడున్నరేళ్లుగా కార్మికుల సంక్షేమానికి సంబంధించిన క్లైములు పెండింగులో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఎప్పటికప్పుడు పరిష్కరించి కార్మికులకు ఇవ్వాల్సిన పరిహారాన్ని ఎప్పటికప్పుడు ఇచ్చేవారు. ఈ ప్రభుత్వం వాటిని పరిష్కరించకపోవడంతో ఉమ్మడి జిల్లాలో 9 వేల క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటి తాలూకు కార్మికులకు రూ.15 కోట్ల పరిహారం అందాల్సి ఉంది. కానీ ఒక్కరికి కూడా పరిహారం అందలేదు. కాగా ప్రతి ఏటా కార్మికుల నుంచి రూ.12 చొప్పున అధికారులు ప్రీమియంను వసూలు చేయడం విశేషం.



కరోనా సాయానికి టోకరా

కరోనా కష్టకాలంలో తీవ్రంగా నష్టపోయిన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలన్న డిమాండ్ పెద్దఎత్తున వచ్చింది. ఒత్తిడి తీవ్రం కావడంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కరోనా సాయం అందించాల ని కేంద్రం సూచించింది. ఆ మేరకు కేరళ, ఢిల్లీ సహా పలు రాష్ట్రాలు కార్మికులకు రూ.5 వేల చొప్పున పరిహారం అందించాయి. రాష్ట్రంలో కూడా కార్మికులు తమ సంక్షేమ నిధి నుంచి సాయం చేయాలని కోరారు. అయిన ప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కార్మికులకు కరోనా సాయం చేయలేదు.

1వరకు పోస్టల్ బ్యాలెట్

- దరఖాస్తుకు గడువు పెంచిన ఈసీ





బాపట్ల, ఏప్రిల్ 27: ఎన్నికల విధులకు నియమితులైన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు మే 1వ తేదీ వరకు ఎన్నికల సంఘం గడువు పెంచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కి సంబంధించి జిల్లాలోని వేమూరులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రేపల్లెలో క్రిస్టియన్ కళాశాల, బాపట్లలో మున్సిపల్ హైస్కూల్, పర్చూరులో సెయింట్ ఫ్రాన్సిస్ డీ స్కూల్, అద్దంకిలో శ్రీప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల, చీరాలలో యార్లగడ్డ అక్కమాంబ మహిళా కళాశాలలో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తూ జిల్లాలోనే ఓటు హక్కు ఉన్న వారందరూ సొంత నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామన్నారు. అందువల్ల విధుల్లోని ఉద్యోగులు నిర్ణయించిన తేదీలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉన్న వారంతా మే 7న బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.

ఆమంచి నామినేషన్ ఆమోదం

- 23 మందిలో ఆరుగురివి తిరస్కరణ

చీరాల, ఏప్రిల్ 27: చీరాల నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల పరిశీలన శనివారంతో ముగిసింది. నామినేషన్ల పరిశీలనలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ అఫిడవిట్‌లో సరైన సమాచారం లేదని ఓ రాజకీయ పార్టీ ఏజెంట్ అభ్యంతరం తెలిపారు. దీంతో ఆర్వో సూర్యనారాయణరెడ్డి ఆమంచి నామినేషన్‌ను పెండింగ్‌లో ఉంచారు. పూర్తి సమాచారంతో శనివారం పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ ప్రకారం శనివారం ఆమంచి నామినేషన్‌ను పరిశీలించిన ఆర్వో దానిని ఆమోదించినట్లు ప్రకటించారు. దీంతో చీరాల నియోజకవర్గానికి సంబంధించి 23 మంది అభ్యర్థులు 39 నామినేషన్లు దాఖలు చేయగా వాటిలో 17 నామినేషన్లను ఆమోదించారు.

ఆందోళనకు గురిచేసేందుకే అభ్యంతరం

తనను, తన అభిమానులను, పార్టీ శ్రేణులను గందరగోళానికి, ఆందోళనకు గురి చేసేందుకు నామినేషన్‌పై అభ్యంతరం తెలిపారని ఆమంచి తెలిపారు. నామినేషన్ ఆమోదం తర్వాత ఆయన ఈఆర్వో కార్యాలయం వద్ద విలేకర్లతో మాట్లాడారు. వైసీపీ నాయకుల చర్యపై తాము ఏమాత్రం ఆందోళన చెందలేదన్నారు. పార్టీశ్రేణులు, అభిమానులు ఎవరివంతు కర్తవ్యం వారు నిర్వహిస్తూ ముందుకు సాగాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బాపట్ల ఎంపీ అభ్యర్థి జేడీ శీలం మాట్లాడుతూ ఎన్నికల అధికారుల నిర్ణయం అందరికీ ఆమోదయోగ్యంగా ఉందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకృష్ణదేవరాయలు, పక్కన బ్రహ్మారెడ్డి

పాస్టర్లకు గౌరవ వేతనం ఇస్తాం

● నరసరావుపేట ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు

మాచర్లటౌన్, ఏప్రిల్ 27: అర్హులైన పాస్టర్లందరికీ గౌరవ వేతనం అందిస్తామని ఎన్డీఏ కూటమి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. శనివారం పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించిన పాస్టర్ల ఆత్మీయసమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలు అనేక సమస్యలతో, ఇబ్బందులతో పాస్టర్ల వద్దకు వస్తారని, ఆసమయంలో వారికి మనోధైర్యం కల్పించి సన్మార్గంలో నడిపేందుకు పాస్టర్లు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. పాస్టర్లలో అర్హులైనవారికి నివాస స్థలాలిచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ కూటమి అధికా రంలోకి రాగానే రాష్ట్రంలో పాస్టర్లపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రార్థనా మందిరాల ఆధునికీకరణకు, సమాధి తోటల ప్రహరీ, కమ్యూనిటి హాల్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్య దర్శి వంగలూరి అంజయ్య, కొమెర దుర్గారావు, యెనుమల కేశవరెడ్డి, సీనియర్ నేత మల్లికార్జునరావు, పుల్లారావు, పాస్టర్లు ఆనందరావు, చంద్రపాల్, ఐజాక్, చంద్రయ్య, పాల్గొన్నారు.

టీడీపీలోకి మాజీ ఎమ్మెల్యే చీరాల

● నేడు చంద్రబాబు సమక్షంలో చేరిక



మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి

బాపట్ల, ఏప్రిల్ 27 : మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు చీరాల గోవర్ధనరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. శనివారం రెడ్డి సామాజిక వర్గ గ్రామాలలో తన అనుచరులతో కలిసి గోవర్ధనరెడ్డి పర్యటించారు. వైసీపీ పాలనలో ఎమ్మెల్యే కోన రఘుపతి పోకడలతో రెడ్డి సామాజికవర్గం అనేక ఇబ్బందులు పడిందని వివరించారు. ఇప్పటికే 75 శాతం రెడ్డి వర్గీయులు తెలుగుదేశంపార్టీకి అనుకూలంగా ఉన్నారని చెప్పారు. అందుకే ప్రతి గ్రామం నుంచి ప్రజలు తరలివచ్చి తెలుగుదేశం పార్టీకి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తు న్నారు ఆదివారం నెల్లూరులో జరిగే టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రజాగళం సభలో తాను టీడీపీలో చేరుతున్నట్లు చీరాల గోవర్ధనరెడ్డి తెలిపారు. ఆయనతో పాటు సీనియర్ న్యాయవాది కళ్ళం హరినాథరెడ్డి, మాజీ కౌన్సిలర్ భోగిరెడ్డి రమేష్‌రెడ్డి, బేతపూడి గ్రామానికి చెందిన మాజీ నాయకులంతా టీడీపీలో చేరనున్నారు. ఇందుకుగాను ముందుగానే నియోజక వర్గ పరిధిలోని గ్రామాల ప్రజలకు, తన అనుచరవర్గానికి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

గిరిజన సంక్షేమానికి కృషి

● ఏడాదిలో వరికపూడిశెల పూర్తిచేస్తాం

● మాచర్లకు వంద పడకల ఆసుపత్రి తీసుకొస్తాం

● నరసరావుపేట ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు





సమావేశంలో మాట్లాడుతున్న లావు శ్రీకృష్ణ దేవరాయలు, బ్రహ్మారెడ్డి, అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు

మాచర్లటౌన్, ఏప్రిల్ 27: కూటమి అధికారంలోకి రాగానే గిరిజన సంక్షేమానికి కృషి చేస్తామని కూటమి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పట్టణ శివారులోని కొత్తపల్లి జంక్షన్లో శనివారం జరిగిన గిరిజనుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్టీలకు నిలిచిపోయిన 16 పథకాలను అమలు చేస్తామన్నారు. ఇక్కడి ప్రజలు అధికంగా తాగునీటి సమస్యను నాదృష్టికి తెచ్చారన్నారు. జలజీవన్‌మిషన్ కింద మాచర్ల నియోజకవర్గంకు సంబంధించి ఇంటింటికి కుళాయి కింద రూ.50 కోట్లు తెచ్చుకోగలిగామన్నారు. డబ్బులున్నా పనిచేసే కాంట్రాక్ట్ ముందుకు రావడం లేదన్నారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ కోసం 60 ఏళ్ల చాలామంది పోరాటం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులు కోసం ఒక్కరూ ప్రయత్నం చేయకుండా శంకుస్థాపనలతో కాలయాపన చేశారన్నారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణానికి వెల్డ్‌లైఫ్, కేంద్రం నుంచి అన్ని అనుమతులు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు కేటాయించడమే మిగిలిందన్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేయడం కష్టమైంది కాదనేది తన భావన అన్నారు. రానున్న యేడాదిలో ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి కేంద్రీయ విద్యాలయంను ఇక్కడ ఏర్పాటు చేసేలా అనుమతులు తీసుకొచ్చానన్నారు. మాచర్ల - నడికుడి, మాచర్ల - శ్రీశైలం కేంద్ర రహదారులు మార్చుకోగలిగామన్నారు. పూర్తిస్థాయిలో కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చామన్నారు. పిడుగురాళ్లలో మెడికల్ కళాశాల స్థాపించుకోగలిగామన్నారు. మాచర్లలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామన్నారు.

ఎమ్మెల్యే పీఆర్కే గిరిజన ద్రోహి: బ్రహ్మారెడ్డి

ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గిరిజన ద్రోహి అని కూటమి మాచర్ల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ వద్ద 200 ఎకరాల భూములను బెదిరించి స్వాధీనం చేసుకున్నారన్నారు. మాటలు చక్కగా చెబుతాడు.. అబద్ధాన్ని నిజంలా నమ్మిస్తారు.. ఎవరి భుజం చేయి వస్తే అతని పని అయిపోయినట్లే.. అని వ్యంగంగా అన్నారు. ఎన్టీఆర్ హయాంలోనే బడుగు, బలహీనులకు రాజ్యాధికారం దక్కిందన్నారు.చంద్రబాబునాయుడు 200 ఇంజనీరింగ్ కళాశాలలు తీసుకొచ్చారని గుర్తుచేశారు. టీడీపీ అంటే అభివృద్ధి.. వైసీపీ అంటే అరా చకం.. అరాచకం ఉన్న చోట అభివృద్ధి ఉండదని జగన్ స్పష్టం చేశారన్నారు. కంపెనీలు పారిపోతున్నాయన్నారు. గిరిజనుల కోసం ఆది నుంచి నిలబడింది టీడీపీనే అన్నారు.

ఓటమి భయంలో పిన్నెల్లి సోదరులు

మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా జూలకంటి బ్రహ్మారెడ్డిని ప్రకటించిన రోజునే పీఆర్కే ఓటమి ఖరారైందని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారునాయక్ అన్నారు. బ్రహ్మారెడ్డికి నియోజకవర్గంలో పెరుగుతున్న ఆదరణతో పిన్నెల్లి సోదరులకు ఓటమి భయం పట్టుకుందన్నారు. గిరిజనుల ఆస్తులు కాజేసిన వారు టీడీపీ అధికారంలోకి వస్తే ఎటు పారిపోతారో అంటూ ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో గిరిజనులపై దాడులు పెరిగిపోయాయన్నారు. గిరిజనులకు అందాల్సిన సంక్షేమ పథకాలను రద్దు చేశారన్నారు. ఇప్పటికీ పిచ్చయ్యబావి తండాకు రోడ్డు సదుపాయం లేదన్నారు. నాగార్జున సాగర్ సమీపంలో ఉన్న గిరిజన తండాలకు తాగునీరు లేదన్నారు. కూటమి అధికారంలోకి రాగానే రద్దు చేసిన సంక్షేమ పథకాలన్ని కొనసాగుతాయన్నారు.

కార్యక్రమంలో టీడీపీ రాష్ట్రకార్యదర్శి మొగిలి కల్లయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రమావత్ బాలాజీ నాయక్, పార్లమెంట్ అధ్యక్షుడు వి కోటానాయక్, రావెళ్ల కొండలు, వజ్రం నాయక్, రాంసింగ్, పాండు నాయక్, బాణావత్ వెంకటేశ్వర్లునాయక్, సీతానాయక్, గూండ్లా నాయక్, శ్రీను నాయక్, రెడ్యానాయక్, కళ్లెం రామాంజిరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, కుర్రి శివారెడ్డి, వీరాస్వామి, దుర్గారావు, కంభంపాటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గల్లా మాధవి ఆధ్వర్యంలో భారీగా చేరికలు

● పార్టీలోకి ఆహ్వానించిన లోకేశ్



టీడీపీలో చేరినవారితో నారా లోకేశ్, గల్లా మాధవి

గుంటూరు, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో చేరికల పరంపర కొనసాగుతూ వుంది. తాజాగా శనివారం పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి గల్లా మాధవి ఆధ్వర్యంలో, యువనేత నారా లోకేశ్ సమక్షంలో భారీగా చేరికలు జరిగాయి. ఉండవల్లిలోని ఆయన నివాసంలో వారికి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పార్టీలోకి కొత్తగా వస్తున్న నేతలు రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషిచేయాలని, వారందరికీ అధికారంలోకి వచ్చాక తగిన గుర్తింపునిస్తామని తెలిపారు. పార్టీలో చేరినవారిలో 19వ డివిజన్ కార్పొరేటర్ తేలుకుట్ల హనుమా యమ్మ, 23వ డివిజన్ కార్పొరేటర్ సాదు ఉమామహేశ్వరి, వైసీపీ మైనారిటీ విభాగం జిల్లా నాయకులు ఎస్కే మహబూబ్ బాషా, ఎస్కే బాషా, తుమ్మల నాగేశ్వరావు, సాదు రాజేష్, తేలుకుట్ల యోగేశ్వరరావు, సమీర్ బాషా, అరవింద్, ఫిరోజ్ (బడు), శ్రీరాములు, మణికంఠారెడ్డి, సిరా నాగతేజ, అజీజ్, ఒంగోలు శ్రీను, మహమ్మద్ దాదా కరీమ్, వెంకటేశ్వర్లు, తుమ్మల నాగేశ్వరరావు, షేక్ సుభాని, సుబ్బారెడ్డి, షేక్ రసూల్, అడకా వెంకట్రావు తదితరులు ఉన్నారు.

జగన్ పాలనలో యువత భవిష్యత్ అంధకారం

● చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, ఏప్రిల్ 27: రాష్ట్రంలో మరోసారి జగన్‌రెడ్డివస్తే యువత భవిష్యత్ అంధకారం అవుతుందని మాజీ మంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో విద్యార్థులు,యువత నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల మోసానికి యువత బలైపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఎన్నికల్లో యువత కూటమి వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఉండాలని కోరుకుంటున్నారని అన్నారు. దేశ, విదేశాల్లో ఉన్న యువత మొత్తం చంద్రబాబు చూపించిన భవిష్యత్‌కు గాను కృతజ్ఞతలు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ప్రత్యేకంగా ముస్లిం మైనార్టీల్లో గందరగోళం సృష్టిస్తున్నారని, దానిని ఎవ్వరూ నమ్మవద్దని కోరారు. మైనార్టీలు ఒక్కరు కూడా వైసీపీకి ఓటు వేయకూడదన్నారు. తమ ప్రభుత్వం రాగానే యువ పారిశ్రామిక వేత్తలకు పది లక్షల ఆర్థిక సాయం, ఏడాదికి నాలుగు లక్షల ఉద్యోగాలు వచ్చే వరకు నెలకు రూ 3వేలు నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. శాసన సభకు తనను, పార్లమెంట్‌కు లావు శ్రీ కృష్ణ దేవరాయలను సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నియోజక వర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, బీజేపీ కన్వీనర్ జయ రామిరెడ్డి, ప్రత్తిపాటి శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరూపాయి అవినీతి లేకుండా అభివృద్ధి చేస్తాం

● గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని



పార్టీలో చేరినవారితో పెమ్మసాని, నసీర్

గుంటూరు, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ఒక్క రూపాయి అవినీతి లేకుండా గుంటూరును అభివృద్ధి చేస్తామని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తూర్పు నియోజకవర్గంలోని 6, 57 డివిజన్లకు చెందిన సుమారు 350 మంది వైసీపీ కార్యకర్తలు శనివారం టీడీపీలో చేరారు. వారికి పెమ్మసాని చంద్రశేఖర్ పసుపు కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గుంటూరు పేరును దేశం మొత్తం వినపడేలా చేస్తానన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయిన వైసీపీ ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. రాష్ట్ర చరిత్రలో చెట్లు నరికిన నాయకుడు ఎవరైనా ఉంటే అది జగనేనని అన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక రెండు సెంట్లలో ఇళ్ల నిర్మాణం లేదా టిడ్కో ఇళ్ల అందజేత ద్వారా పేదలకు నివాస సౌకర్యం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. నిరుద్యోగ సమస్యను తరిమికొట్టే విధంగా పరిశ్రమలు తెస్తామని, ఇంటి నుంచి బయటకు రాలేని మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గుంటూరు తూర్పు అసెంబ్లీ అభ్యర్థి మహమ్మద్ నసీర్ మాట్లాడుతూ వైసీపీకి ఐదేళ్ళుగా క్రియాశీలకంగా పనిచేసిన నాయకులు కూడా ఆ ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తున్నారని, అందువల్లే టీడీపీలో చేరుతున్నారని వివరించారు. స్థానిక ప్రజలకు రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. టీడీపీ నాయకులు భరత్ రెడ్డి, కార్పొరేటర్ పోతురాజు సమత ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నంబూరు సుభాని, రావి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



నందివెలుగులో ప్రసంగిస్తున్న అంబటి తిరుపతి రాయుడు

మంత్రులను కూడా దగ్గరకు రానివ్వడు

● ఇక ప్రజలకు ఏం చేస్తాడు .. మాజీ క్రికెటర్ తిరుపతిరాయుడు

తెనాలి రూరల్, ఏప్రిల్ 27: రాష్ట్ర ప్రజల పరిస్థితులు తెలిపేందుకు వచ్చే మంత్రులను కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దగ్గరకు రానివ్వడు.. ప్రతిపక్షాలపై మాత్రం విరుచుకుపడతాడు.. రైతులు పంటలు దెబ్బతిని ప్రభుత్వ పరామర్శకు చూస్తుంటే కనీసం పట్టించుకోడు.. ఇలాంటి సీఎం ప్రజల కష్టాలు ఏం తీర్చుతాడంటూ మాజీ క్రికెటర్, జనసేన నాయకుడు అంబటి తిరుపతి రాయుడు విమర్శించారు. జనసేన తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా అంబటి తిరుపతిరాయుడు శనివారం తెనాలి మండలం నందివెలుగులో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పవర్ కోసం రాజకీయాల్లోకి రాలేదని ప్రజలకోసం.. వారికి మంచి జరగాలన్న పట్టుదలతో రాజకీయాల్లో వచ్చారన్నారు. జగన్ ప్రభుత్వం తిరిగి అధికారం చేపడితే రాష్ట్రం అధోగతిపాలై ప్రజలు అన్ని విధాలుగా నష్టపోక తప్పదన్నారు. విజనరీ కలిగిన నాయకుడు చంద్రబాబునాయుడు, ప్రజల కోసం పనిచేసే పవన్‌కల్యాణ్, దేశం కోసం పాటుబడే నరేంద్రమోడీలను ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. తొలుత ఆయన అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ముఖ్యమంత్రి జగన్ కాపు ద్రోహి


●జనసేన ఉమ్మడి గుంటూరుజిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు

దుర్గి, ఏప్రిల్ 27: కాపు ద్రోహి జగన్ అని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన దుర్గిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ మేనిఫెస్టో విడుదల చేసిన జగన్ గతంలో ఎన్నికల హామీలు 99 శాతం చేశానని ప్రగల్భాలు పలుకుతున్నారని, కనీసం ఒక్క శాతం కూడా చేయలేదన్నారు. కావాలనే ఓడిపోయే సీట్లలో కాపులను అభ్యర్థులుగా ప్రకటించారన్నారు. జనసేన అధినేత పవన్‌ను ఓడించడమే ధ్యేయంగా వేలకోట్లు డబ్బు, మద్యం ఏరులై పారుతుందన్నారు. పిఠాపురంలో పవన్‌కల్యాణ్ లక్ష మెజార్టీ రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నక్షత్రపు ప్రసాద్, బూసా రామాంజినేయులు, పులి హరి, రుద్రాల రవి, కొప్పుల వెంకటరమణ, బీమా అమరయ్య, నూరె సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

హౌస్ ట్యాక్స్ డిమాండ్ ఇవ్వొద్దు

● సచివాలయ ఉద్యోగులకు అధికార పార్టీనేత హుకుం జారీ ?

పిడుగురాళ్ల, ఏప్రిల్ 27: పట్టణంలోని గృహ యజమానులు, వ్యాపారస్తులు ప్రతి ఏడాది మార్చితో ఆర్థిక సంవత్సరం పూర్తయిన తరువాత కొత్త పన్ను విధానం అమలులోకి వస్తుంది. మార్చి వరకు వున్న ఇంటిపన్నుతో కలిపి 15 శాతం పెంపుతో కొత్త డిమాండ్ నోటీసులు గృహయజమానులకు, వ్యాపార సముదాయాలకు ఇచ్చి ఏడాది ముందుగా టాక్స్ కట్టినట్లైతే 5 శాతం రిబేట్ ప్రభుత్వం కల్పిస్తుందంటూ ప్రచారం చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరల పెంపు, విద్యుత్ చార్జీల పెంపు, ప్రభుత్వంపై వున్న వ్యతిరే కత వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. దీంతో ఏప్రిల్ నెలలో ఇంటి యజమా నులకు ఇచ్చే టాక్స్, డిమాండ్ నోటీసులను పంపిణీ చేయవద్దని, అలా చేస్తే 15 శాతం పెంపుతో వ్యతిరేకత పెరుగుతుందంటూ అధికార పార్టీ నేతలు సచివా లయ ఉద్యోగులతో ట్యాక్స్ డిమాండ్ నోటీసులను ఇంటింటికి పంపిణీ చేయొ ద్దని చెబుతున్నారు. పట్టణంలోని సుమారు 15 వేలకు పైగా గృహాలకు ఈ నెలలో ఇవ్వాల్సిన డిమాండ్ నోటీసులను సచివాలయ ఉద్యోగులు పక్కన పడేయడంపై గృహయజమానులు మండిపడుతున్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న అన్నా నందకిషోర్ తదితరులు


సీఎంఏ ఫౌండేషన్ ఫలితాల్లో

శ్రీమేధ విద్యార్థికి ప్రథమ ర్యాంకు

గుంటూరు(విద్య),ఏప్రిల్ 26: ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సీఎంఏ ఫౌండేషన్ ఫలితాల్లో శ్రీమేధా విద్యార్థి జాతీయస్థాయిలో ర్యాంకు వచ్చినట్లు సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ కళాశాల విద్యార్థి అన్నా సాయి వెంకట దీరజ్ జాతీయస్థాయిలో 340 మార్కులతో ప్రథమ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థికి సుల్తాన్ చాంద్ మెమోరియల్ బుక్ ప్రైజ్‌తో పాటు ర్యాంకు సర్టిఫికెట్‌ను ఐసీఏఐ ఆధ్వర్యంలో మే 23న జరిగే కాన్వోకేషన్‌లో అందుకోనున్నట్లు తెలిపారు. తమ సంస్థ అందించే ఇంటర్ ఎంఈసీ కాయిన్ ప్రోగ్రామ్ ద్వారా ఏక కాలంలో సీఏ, సీఎంఎ ఫౌండేషన్‌కోచింగ్ పొందిన ఈవిద్యార్థి ఇంటర్‌లో 979 మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థిని చైర్మన్ అన్నా నందకిషోర్, డైరెక్టర్‌శ్రీలక్ష్మి తదితరులు అభినందించారు.

ఒక్క ఛాన్స్‌తో అందరిని ముంచాడు

● 1594 వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు



వెంకటపాలెం ధర్నాశిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, ఏప్రిల్ 27: ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి అన్నివర్గాల ప్రజలను సీఎం జగన్‌రెడ్డి ముంచేశాడని రాజధాని నిర్మాణానికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు ఆరోపించారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ మూడు రాజధానులకు వ్యతిరేకంగా రైతులు, మహిళలు, రైతు కూలీలు ధర్నా శిబిరాలు, ఇళ్లవద్ద చేస్తున్న ఆందోళనలు, నిరసన దీక్షలు శనివారం నాటికి 1594వ రోజుకుచేరుకున్నాయి ఈ సందర్భంగా రైతు పలువురు రైతులు వారు మట్లాడుతూ.. అమరావతిని విస్మరించి మూడు రాజధానులని రాష్ట్రాన్ని అధోగతి పట్టించిన జగన్‌కు రెండో ఛాన్స్ లేదన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. రాజధాని 29 గ్రామాల్లో ఆందోళనలు కొసాగాయి.

బావిలో పడి ఇద్దరు చిన్నారులు మృతి

పెదకూరపాడు, ఏప్రిల్ 27: ఆట లాడుకొనేందుకు వెళ్ళి ప్రమాదవశాత్తు బావిలో పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందిన ఘటన మండలంలోని కన్నెగండ్ల గ్రామంలో శనివారం జరిగింది. పెదకూరపాడుకు చెందిన పమిడిపల్లి చిన వెంకటేశ్వర్లు, నరసమ్మ దంపతుల ప్రథమ కుమారుడు వేణుగోపాల్(13) వారి అమ్మమ్మ గ్రామమైన కన్నెగండ్లలో మేనమామ బత్తుల ప్రకాష్ ఇంటి వద్ద తల్లి నరసమ్మతో ఉంటున్నారు. సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామానికి చెందిన బొల్లెద్దుల క్రీస్తుబాబు,జమీమ దంపతుల ఇద్దరు కుమారులు ధనుస్సు,ప్రశాంత్ వేసవి సెలవులని మేనమామ ఇంటికి వచ్చారు. ఇంటికి సమీపంలో పంట నీటికోసం తీసిన నీటిబావిలో ప్రమాదవశాత్తు ఆముగ్గురు పడ్డారు. సమీపంలో పొక్లెయినర్‌తో పనిచేస్తున్న షేక్‌బాషాకు గేదెల కాపరులు చెప్పటంతో బావిలోకి దూకి ప్రశాంత్‌ను బయటకు తీసుకు వచ్చారు. ఈ సంఘటనలో వేణుగోపాల్, ధనస్సులు మృతి చెందారు. ధనస్సు మృతదేహాన్ని సత్తెనపల్లి మండలంలోని అబ్బూరికి తీసుకువెళ్ళగా వేణుగోపాల్ మృతదేహాన్ని పెదకూరపాడుకు తీసుకువచ్చారు. చిన్నారులు మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.3.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	138, 147,158
చికెన్ విత్ స్కిన్	264.00
చికెన్ స్కిన్ లెస్	274.00

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె


సమావేశంలో మాట్లాడుతున్న కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్

ప్రజాసేవలో ఫస్ట్ ర్యాంక్ సాధిస్తా

● టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల, ఏప్రిల్ 27 : విద్యార్థిగా, పోలీసు అధికారిగా ఎప్పుడూ ఫస్ట్‌ర్యాంక్ సాధిస్తూ వచ్చిన తాను ఎన్నికలలో గెలిపిస్తే ప్రజాసేవలో కూడా ఫస్ట్ ర్యాంక్ సాధిస్తానని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు. పట్టణంలోని ఎంఎస్ఆర్ కల్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తన కుటుంబ నేపథ్యమంతా గోదావరి జిల్లాకు చెందినవారమని ఉద్యోగరీత్యా వేర్వేరు ప్రాంతాలలో ఉన్నప్పటికి ఈ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా ప్రజల కష్టసుఖాలు తెలుసు కావున సేవకునిగా పని చేసేందుకు రాజకీయాలలోకి రావటం జరిగిందన్నారు. బాపట్ల ప్రజలు తనను ఆదరించాలని కోరారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐపీఎస్ అధికారిగా పనిచేసిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానని చెప్పారు. నిజాంపట్నంలో పోర్ట్, ఓడరేవులో ఫిషింగ్ హార్బర్, చీరాలలో మెగా టెక్స్‌టైల్ పార్క్, సంతనూతలపాడు-అద్దంకి మధ్య గ్రానైట్ ఇండస్ట్రీకి క్లస్టర్ కట్టిస్తానని చెప్పారు. ఐటీ హబ్ ఏర్పాటు చేయటంతోపాటు చీరాల-బాపట్లలో టూరిజం ప్రాజెక్టులు తీసుకొచ్చి లక్షలాదిమంది యువతకు ఉపాధి కల్పిస్తానన్నారు. యువత డాలర్ల కోసం ఇతరదేశాలకు వెళ్ళకుండా ఇక్కడ అంతమొత్తం సంపాదించుకునే విధంగా ఉపాధి కల్పిస్తామన్నారు. సమావేశంలో పార్లమెంట్ పరిశీలకుడు బాచిన చెంచు గరటయ్య, పార్లమెంట్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు సలగల రాజశేఖర్, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ తదితరులు పాల్గొని ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

వైసీపీని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నాం

● టీడీపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్

బాపట్ల, ఏప్రిల్ 27 : ప్రజావ్యతిరేక పాలనందిస్తున్న వైసీపీని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖర్ అన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన అంతం.. కూటమిపంతం అంటూ ముద్రించిన కరపత్రాలను శనివారం టీడీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. సలగల రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వంపై చార్జ్‌షీటు ప్రజలలోకి తీసుకెళుతున్నట్లు తెలిపారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని చట్టవ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక కార్యకలాపాలకు వైసీపీ పాల్పడుతున్నదన్నారు. అత్యధిక పన్నులతో ప్రజల నడ్డి విరిచిందన్నారు. ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం చేసిందన్నారు. 8 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. విద్యుత్ బిల్లులు, ఇసుక ధరలు నాలుగురెట్లు పెంచి భవననిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు తీరని అన్యాయం చేశారని ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పటం ఖాయమన్నారు.


అరాచకపాలన అంతం.. కూటమి పంతం కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రాజశేఖర్, నరేంద్రవర్మ, గరటయ్య తదితరులు

అన్నివర్గాల ప్రజల సహకారంతో అభ్యర్థుల విజయానికి కృషి : గరటయ్య

ఎన్నికలలో బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని పార్లమెంట్ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య తెలిపారు. అన్నివర్గాల ప్రజల సహకారంతో కలిసి పని చేసి విజయం సాధిస్తామన్నారు. బాపట్లలో నరేంద్రవర్మ విజయం తథ్యమన్నారు. వైసీపీ విధ్వంసక, అరాచకాలు గురించి ప్రజలకు వివరిస్తామన్నారు. బాపట్ల ఎమ్మెల్యే అక్రమాలు ప్రజలకు తెలుసు కావున ఆయన నుంచి విముక్తి కలిగించే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ఉంది కావున పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాలలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించుకు తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.

వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాలలో విఫలం : వేగేశన

వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాలలో విఫలమైందని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ప్రభుత్వంపై 200 అంశాలతో ఛార్జ్‌షీటు పెట్టాలన్నారు. ఎర్రచందనం, లిక్కర్, ఇసుక, మాఫియా ముఠా ఏర్పడి రాష్ట్రంలో పొలిటికల్ టెర్రరిజం పెంచి పోషిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య విలువలకు పాతర వేశారన్నారు. రాష్ట్రంలో 160 ఎమ్మెల్యేలు, 24 ఎంపీలుగా కూటమి అభ్యర్థులు గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. అరాచకపాలన అంతమొందించేవిధంగా నియోజకవర్గంలో తనను 25 వేల మెజార్టీతో గెలిపించాలని నరేంద్రవర్మ పిలుపునిచ్చారు. సమావేశంలో అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు బి.శివసాంబిరెడ్డి, నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు తోట నారాయణరావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావు, సీనియర్‌నాయకులు పమిడి భాస్కరరావు, కళ్ళం హరినాథరెడ్డి, మునీశ్వరరావు, ఊట్ల రామారావు, వేమవరపు విజయ్‌కుమార్, దగ్గుమల్లి కిరణ్ కుమార్, పసుమర్తి యలమంద, నాగరాజు, దర్శి శ్రీనివాసరావు, యహేజ్కల్, దగ్గుమళ్ళ సుబాషణరావు, మందపాటి అంద్రేయ, బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సలగలను అభినందించిన దళితనాయకులు

బాపట్ల, ఏప్రిల్ 27 : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ నాయకుడు సలగల రాజశేఖర్‌కు బాపట్ల పార్లమెంట్ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వటంతో దళిత నాయకులు పెద్దఎత్తున తరలి వచ్చి ఆయనకు అభినందనలు తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం సలగల రాజశేఖర్‌ను కలిసి ఘనంగా సత్కరించి సన్మానించారు. ఆయన అడుగుజాడలలో పయనిస్తూ అభ్యర్థుల విజయానికి దళితులమంతా కలిసికట్టుగా పని చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు బడుగు నాగేశ్వరరావు, తానికొండ దయాబాబు, దగ్గుమల్లి కిరణ్‌కుమార్, దగ్గుమల్లి సుబాషణరావు, పసుమర్తి యలమంద, యహేజ్కెలు ఉన్నారు.

ప్రాణరక్షణ కల్పించాలంటూ ఎస్పీకి వినతి

బాపట్ల, ఏప్రిల్ 27 : ప్రాణ రక్షణ కల్పించాలని కోరుతూ అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండలం గంగాపాలెంకు చెందిన బండ్లమూడి శ్రీనివాసరావు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్‌ను వినతిపత్రం ద్వారా కోరారు. గంగాపాలెంకు చెందిన శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 21న పొలంలో పని చేసుకుంటుండగా బండ్లమూడి రామయ్య, బండ్లమూడి వెంకటేష్, బండ్లమూడి సుబ్బారావు, బండ్లమూడి రజనీ కత్తులు, వేటకొడవళ్ళు, గొడ్డలితో దాడిచేసి తన తల పగలగొట్టి భార్య చెయ్యి నరికి కొడుకు గొంతును కత్తితో కోసి దౌర్జన్యంగా చంపబోయారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బల్లికురవ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయటం జరిగిందని, ఆరు రోజులైన ఏవిధమైన చర్యలు తీసుకోకపోవటంతో తమకు ప్రాణభయంఉందని రక్షణ కల్పించాలని కోరారు.

హైవెండ్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు



చిన్నారులకు సర్టిఫికెట్‌లు అందజేస్తున్న చిత్రం

కర్లపాలెం, ఏప్రిల్ 27 : కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్‌లో చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను డైరెక్టర్ చాందిని, మేనేజింగ్ డైరెక్టర్ సాయిమహేంద్రబాబు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. హైవెండ్ హైస్కూల్‌లో చదువుతున్న నర్సరీ, ఎల్‌కేజి, యుకేజి 1వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించి వారికి సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ ఉదయచంద్రరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రామలక్ష్మి, నేహ, సుమలత, అనిత, హిమబిందు, రమణ, షర్మిలాబేగం, ద్వారకా రాణి, రజియాసుల్తానా, స్వప్న, నందనవనం శ్రీనివాసరావు, షేక్.రఫీ, ఆది నారాయణ, పిఇటి గోపి తదితరులు పాల్గొన్నారు. అలాగే హైవెండ్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని మేనేజింగ్ డైరెక్టర్ సాయిమహేంద్రబాబు, డైరెక్టర్ చాందిని సంయుక్తంగా తెలిపారు.

భావితరాల భవిష్యత్తుకు ఎన్డీయేను గెలిపించాలి

● పింఛన్ రూ.4 వేలకు పెంపు
● మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం
● ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్


అడవులదీవి గ్రామంలో ఎమ్మెల్యే అనగానికి హారతులు ఇస్తున్న మహిళలు

రేపల్లె, ఏప్రిల్ 27: భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే అది ఎన్డీయే కూటమితోనే సాధ్యమని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామం లో టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసం చెయ్యటానికి మరోమారు జగన్ సిద్ధమయ్యారన్నారు. ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ప్రజలకు ఏ మాత్రం ఉపయోగకరంగా లేదని ఆయన విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్, నిత్యవసర వస్తువు లు విపరీతంగా పెంచి ప్రజలపై అధిక భారం మోపారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అర్హులైన వారికి రూ.4వేలు పింఛన్ అందించనున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు రూ.6వేలు, వలంటీర్లకు రూ.10వేలు, మహిళలకు మూడు గ్యాస్ సిలెండర్లు, ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచితం చేయనున్న ట్లు ఆయన తెలిపారు. జగన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోతో ప్రజలు ఎవరూ మోసపోవద్దని ఆయన తెలిపారు. ఇప్పటికే రాష్ట్రాన్ని అన్నివిధాలా అప్పుల ఊబిలోకి దించారని, 30 సంవత్స రాల అభివృద్ధి వెనక్కి వెళ్ళిందన్నారు యువత ఉద్యోగకల్పన, రాష్ట్రాభివృద్ధి చేయడంలో జగన్ ప్రభుత్వం విఫలం చెందిందన్నా రు. నాసిరకం మద్యం, గంజాయితో యువతను నిర్వీర్యం చేస్తు న్నారన్నారు. మద్యం ద్వారా భూకబ్జాలు, బెదిరింపులకు గురిచేస్తూ కోట్లాది రూపాయలు జగన్ అండ్ కో దోచుకొని దాచుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు సయ్యద్ కరీముల్లా, టీడీపీ నాయకులు శొంఠి శ్రీనివాసరావు, మేకా రాజేష్‌కన్నా, కూచిపూడి మోహన్‌రావు, మోర్ల రామ్‌ప్రసాద్, వీరంకి శ్రీనివాసరావు, పొలవరపు రాజేష్‌బాబు, శొంఠి బ్రహ్మయ్య, కేసన వెంకటేశ్వరరావు, పంతాని మురళీధరరావు, గూడపాటి శ్రీనివాసరావు, తాతా ఏడుకొండలు, కేసన రామకృష్ణ, కొలసాని రాము, తదితరులు పాల్గొన్నారు.


అడవుల దీవి గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్


మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

జగన్‌రెడ్డి అరాచక పాలనకు స్వస్తి పలుకుదాం

● టీడీపీదే అసలైన మ్యానిఫెస్టో
● వైసీపీది నవమోసాల మ్యానిఫెస్టో
● కూటమి అభ్యర్థులు ఆనందబాబు, కృష్ణప్రసాద్

భట్టిప్రోలు, ఏప్రిల్ 28 : జగన్‌రెడ్డి అరాచకపాలనకు స్వస్తి పలుకుదాం రాష్ట్రం నుంచి జగన్‌రెడ్డిని తరిమికొట్టాలని ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనందబాబు, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌లు పిలుపునిచ్చారు. మండలంలోని ఐలవరం, వేమవరం, సూరేపల్లి, తాతావారిపాలెం, పడమటపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఆనందబాబు, ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌లు శనివారం రాత్రి ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు ఇచ్చి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌రెడ్డి 5 ఏళ్ళ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, జగన్ మార్కు అరాచకం రాష్ట్రంలో రాజ్యమేలిందన్నారు. అరాచక పాలనను అంతమొందించే సమయం ఆసన్నమైందని ప్రజలందరూ విసుగుచెంది కూటమి వైపు చూస్తున్నారన్నారు. కూటమిని దెబ్బతీసేందుకు జగన్‌రెడ్డి విశ్వప్రయత్నాలు చేశాడని ఎన్ని డ్రామాలు ఆడినప్పటికి ఫలితం దక్కలేదన్నారు. నియోజకవర్గంలో ఉన్న చేనేత కార్మికులకు టీడీపీ పాలనలోనే ఆదరణ లభించిందని చేనేత కార్మికులకు అండగా ఉంటామన్నారు. చేనే త కార్మికులు అపోహలు నమ్మి మోసపోవద్దని మరింత మెరుగైన పథకాలతో కార్మికులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు అద్భుతంగా ఉన్నాయని వైసీపీ మ్యానిఫెస్టో నవమోసాలుగా ఆయన అభివర్ణించారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల కల్పన ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు చొప్పున 5 సంవత్సరాల్లో లక్ష రూపాయల ప్రయోజనం కలుగుతుందని రైతులు కూటమికి అండగా నిలవాలని కోరారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి, రాజధాని నిర్మాణం, మన భవిష్యత్తు తరాలు బాగుండాలంటే అనుభవం కలిగిన నారా చంద్రబాబునాయుడు అవసరం ఉందని ఆనందబాబు, కృష్ణప్రసాద్‌లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, మండల కన్వీనర్ వాకా శేషుబాబు, నాయకులు మాచర్ల నాగరాజు, దీపాల శివప్రసాద్, జొన్నాదుల వెంకటేశ్వరరావు, జొన్నాదుల రెడ్డియ్య, వేములపల్లి జగన్నాధరావు, మోటూరు పుణ్యశ్రీనివాసరావు, కూరపాటి రఘురామయ్య, బట్టు మల్లికార్జునరావు, అత్తలూరి బాలకృష్ణ, శంకర్, అనగాని ఏడుకొండలు, గోవర్ధనగిరి సుధాకర్, ప్రసాద్, ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు పమిడిముక్కల మణికంఠ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఐలవరంలో ప్రచారం రథంపై నుంచి అభివాదం చేస్తున్న ఆనందబాబు, కృష్ణప్రసాద్


ఐలవరంలో ఆనందబాబు, కృష్ణప్రసాద్‌లకు హారతులిస్తున్న మహిళలు

గ్రామాలాభివృద్ధి వేగేశన నరేంద్రవర్మతోనే సాధ్యం

● నరేంద్రవర్మ సతీమణి హరికుమారి

పిట్టలవానిపాలెం, ఏప్రిల్ 27 : రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బాపట్ల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేగేశన నరేంద్రవర్మను అఖండ మెజార్టీతో గెలిపించాలని వేగేశన నరేంద్రవర్మ సతీమణి వేగేశన హరికుమారి అన్నారు. పిట్టలవానిపాలెం మండలంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీ, గౌడపాలెం, డేగలవారిపాలెం, కొత్తపేట తదితర గ్రామాలలో గ్రామస్థాయి, మండలస్థాయి కూటమి నాయకులతో కలిసి శనివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రజలు నుంచి హరికుమారికి విశేష స్పందన లభించింది. తొలుత ఆయా గ్రామాలలోని దేవాలయాలలో పూజలు, చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. టీడీపీ రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలతోపాటు, లోకల్ మేనిఫెస్టోను టీడీపీ అధికారంలో రాగానే అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షు డు ఎండీ అష్రల్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి, ఖాజీపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు దండు శ్రీనివాసరాజు, టీడీపీ సీనియర్ నాయకుడు వెంకటపతిరాజు, టీడీపీ బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ ఖాసీం, మాజీ సర్పంచ్ మంతెన శ్రీదేవికృష్ణమూర్తిరాజు, పెనుమెత్స రవివర్మ, నాగరాజు, నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కిషోర్‌రెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జిలు కనుమూరి సాంబమూర్తిరాజు, మోదుగుల శంకరరెడ్డి, మాజీ ఎంపీపీ బొలగాని సులోచన నారాయణ, పార్టీ నాయకులు కలకోట చక్రధర్‌రెడ్డి, చందోలు గ్రామ యువనాయకులు సయ్యద్ నిజాం, మండల బీసీ సెల్ అధ్యక్షులు పందరబోయన విష్ణువర్ధన్, మంతెనవారిపాలెం గ్రామ అధ్యక్షుడు పి.మురళీ, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మద్దాల డేవిడ్, చందోలు గ్రామ అధ్యక్షుడు మహ్మద్ రజాక్, శ్రీనివాసరావు, బేతాళం నరసరాజు, బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.


టీడీపీ కూటమి మేనిఫెస్టోను అందజేస్తున్న వేగేశన హరికుమారి, పార్టీ నాయకులు

వైసీపీ నాయకుడి వల్ల ప్రాణహాని ఉంది

● జైభీమ్‌రావ్ భారత్‌పార్టీ ఎంపీ అభ్యర్థి పర్రె కోటయ్య

బాపట్ల ఏప్రిల్ 27 : ఎమ్మెల్యే కోన రఘుపతి అనుచరుడు జోగి రాజా వల్ల తనకు ప్రాణహాని ఉందని జై భీమ్‌రావ్ భారత్ పార్టీ ఎంపీ అభ్యర్థి పర్రె కోటయ్య తెలిపారు. తనను చంపుతానని బెదిరించటంతోపాటు నీకు దిక్కు ఉన్నచోట చెప్పుకోమని అసభ్య పదజాలంతో దూషిస్తున్నాడంటూ ఆయన ఆరోపించారు. దీనికి సంబంధించిన మెసేజ్‌లు, వీడియోలతో పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై జిల్లా ఎన్నికల అధికారి, ఆర్వో స్పందించి రక్షణ కల్పించాలని కోటయ్య కోరారు.


గోవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నక్కా అఖిలేశ్

చంద్రబాబుతోనే యువతకు బంగారు బాట

● నక్కా అఖిలేశ్

అమృతలూరు, ఏప్రిల్ 27: యువత, నిరుద్యోగులకు బంగారు బాట వేసేది ఒక్క చంద్రబాబునాయుడేనని నక్కా అఖిలేశ్ తెలిపారు. శనివారం మండలపరిధిలోని గోవాడలో తన తండ్రి ఆనందబాబుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. అవినీతి రహిత పాలన కావాలన్నా, రాష్ట్రం అభి వృద్ధి దిశగా పయనించాలంటే చంద్రబాబుకు తప్పక ఓటు వేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెం టనే పెన్షన్‌ను రూ.4వేలు అందించనున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తప్పక ఓటు వేయాలని కోరారు. ఆయన వెంట స్థానిక నాయకులు తదితరులున్నారు.

రాష్ట్ర ఉన్నతికి సూపర్ 6 పథకాలు మేలు

చుండూరు ఏప్రిల్ 27 : తిరిగి రాష్ట్రం ఆర్థికంగా పునర్జీవనం పొందాలంటే సూపర్ సిక్స్ పథకాలు ఎంతగానో మేలు చేస్తాయ ని టీడీపీ మండలాధ్యక్షుడు గూదేటి ఎల్లారెడ్డి తెలిపారు. శనివా రం చుండూరు, పెదగాదెలవర్రు, చినపరిమి గ్రామాల్లో సూపర్ సిక్స్ పథకాలపై మండల నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఈ జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని, రాష్ట్రం అన్ని రంగాల్లోను ఇబ్బందులకు ఉంటుందని, తిరిగి రాష్ట్రం అన్నపూర్ణగా మారాలంటే కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంఠంనేని రాహుల్, గూదేటి ఎల్లారెడ్డి, గూదేటి బాలకోటిరెడ్డి, మర్రెడ్డి అయ్యప్పరెడ్డి, చొప్పర వాసు, దాసం రాంబాబు, ఈమని అంజిరెడ్డి, వెంకటేష్, జాస్తి హరినాథ్, చందోలు జాను, బత్తిని వెంకటేశ్వర్లు, పమిడికొండల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో తెలుగు యువత కార్యదర్శి

వేమూరు, ఏప్రియల్ 27 : వేమూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి నక్కా ఆనందబాబు విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని అబ్బనగూడవల్లి గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి శోభిల రాజేష్ పాల్గొని ఇంటింటికి తిరిగి మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన ఓటర్లతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, రైతు సంక్షేమానికి, యువత భవితకు చంద్రబాబు పాలన ఎంతో అవసరం అన్నారు. జగన్ పాలనలో పడుతున్న ఇబ్బందులను ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. టీడీపీ నాయకులు రామాంజనేయులు, శంకరరావు, కోటేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.


దోనేపూడి చర్చిలో ఆనందబాబును ఆశీర్వదిస్తున్న సంఘ కాపరులు

ఆనందబాబు విజయం కోరుతూ పాస్టర్ల ప్రార్థనలు

కొల్లూరు, ఏప్రిల్ 27 : టీడీపీ కూటమి అభ్యర్థి నక్కా ఆనందబాబు విజయం కోరుతూ పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని దోనేపూడి చర్చిలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఫెలోషిప్, లూథరన్, బాప్టిస్టు, సాల్వేషన్, క్రీస్తు సంఘం వివిధ సంఘాల కాపరులు ప్రార్థనల్లో పాల్గొని ఆనందబాబును ఆశీర్వదించారు. ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుతూ సంఘ కాపరులు ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అతిథులను పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్, కత్తెర సురేష్, టీడీపీ నాయకులు జీఎల్‌జీ భగవాన్ పాల్గొన్నారు.

తెలుగుదేశం పాలనలోనే ఎస్టీలకు అభివృద్ధి ఫలాలు


ఎస్టీ కాలనీల్లో పర్యటిస్తున్న రామదాసు, శ్రీనివాస్, మురళీకృష్ణ తదితరులు

కొల్లూరు, ఏప్రిల్ 27 : టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే గిరిజనులకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతాయని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈగ రామదాసు, పార్లమెంట్ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీనివాస్ అన్నారు. కొల్లూరు మండలపరిధిలోని ఎస్టీ కాలనీల్లో శనివారం ఎస్టీ సెల్ అధ్యక్షుడు, మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీల్లో పర్యటిస్తూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. గత టీడీపీ పాలనలో ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో గిరిజన కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించారని, ఎస్టీల కోసం 16 పథకాలను అమలు చేసిన ఏకైక ప్రభుత్వమేనన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్టీల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రవేశ పెట్టిన 16 పథకాలను రద్దు చేయడంతో పాటు గిరిజనులకు ఉపయోగపడేలా ఒక్క పథకాన్ని అమలు చేయకుండా తీరని ద్రోహం చేసిందన్నారు. గిరిజనుల్లో అతి పెద్ద వర్గమైన యానాదులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని, యానాదులకు ఎటువంటి నామినేటెడ్ పదవులు కల్పించకుండా మొండి చేయి చూపించారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్టీ సెల్ కార్యదర్శి కందుకూరి రామకృష్ణ, చల్లంచర్ల దుర్గారావు పాల్గొన్నారు.

బూత్ పరిధిలో టీడీపీ నాయకుల ప్రచారం

కొల్లూరు, ఏప్రిల్ 27: బూత్‌పరిధిలో టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం కొల్లూరులోని పలు బూత్‌ల పరిధిలో టీడీపీ నాయకులు, బూత్ కన్వీనర్లు ఇంటింటి కి తిరిగి బాబు సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచి పెట్టారు. టీడీపీ కూటమి అభ్యర్థి నక్కా ఆనందబాబు, పార్లమెంట్ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో మాజీ ఎంపీటీసీ గొరికపూడి ప్రసాద్, టీడీపీ నాయకులు మెరకపల్లి ప్రభాకరరావు, మున్నంగి విజయ్, బుర్రి జగన్, జేమ్స్ పాల్గొన్నారు.

టీడీపీతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి

● టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి సుందరరావు

భట్టిప్రోలు, ఏప్రిల్ 27: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి సుందరరావు అన్నారు. ఎంపీపీ భర్త దావూరి మల్లేశ్వరరావు ఇటీవల జరిగిన విలేకరుల సమావేశంలో టీడీపీలో దళితులకు రక్షణ ఉండదని వైసీపీ ద్వారానే ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానం దక్కుతుందని మాట్లాడడాన్ని సుందరరావు తీవ్రంగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం నినాదంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. తొలి అసెంబ్లీ మహిళా స్పీకర్‌గా దళితురాలైన ప్రతిభా భారతిని కూర్చోబెట్టి గౌరవించుకున్నారన్నారు. అదేబాటలో చంద్రబాబునాయుడు టీడీపీ తరఫున పార్లమెంట్‌లో దళితుడైన జీఎంసీ బాలయోగిని అత్యున్నత స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబునాయుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఉపాధి అవకాశాలను కల్పిస్తే జగన్‌రెడ్డి కార్పొరేషన్లను రద్దు చేసి నిధులను పక్కదారి పట్టించారని ఆయన ఆరోపించారు. దళిత ఎమ్మెల్యే నక్కా ఆనందబాబును రాష్ట్ర సాం ఘిక సంక్షేమశాఖ మంత్రిని చేసి చంద్రబాబునాయుడు తన ప్రక్కన కూర్చోబెట్టుకుని గౌరవం ఇచ్చారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పేరిట నారా చంద్రబాబునాయుడు వేలాది మంది యువతీ యువకులను విదేశాలకు పంపిస్తే జగన్‌రెడ్డి అంబేద్కర్ పేరు తీసేసి జగనన్న అని పేరు పెట్టుకున్నప్పుడు మీరందరూ ఏమయ్యారని ఆయన ప్రశ్నించారు. భూకబ్జాలు, ఇసుకమాఫియా చేసిన నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి అశోక్‌బాబును ఇక్కడకు పంపించారని కొండెపి నియోజకవర్గంలో అశోక్‌బాబు వద్దు జగన్ ముద్దు అంటూ పోస్టర్లు కూడా వేశారన్నారు. అధికారంలోకి రాగానే ఎంపీపీ పదవిని అడ్డంపెట్టుకుని దోచుకున్న ప్రజాధనాన్ని కక్కిస్తామన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహనతో మెలగాలి

● ఎన్నికల అధికారి వసంతరాయుడు


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి వసంతరాయుడు

వేమూరు, ఏప్రిల్ 27 : పోస్టల్ బ్యాలెట్ వినియోగించే విషయంలో అవగాహనతో మెలగాలని ప్రతి పోస్టల్ బ్యాలెట్ చెల్లుబాటు అయ్యేలాగా ఓటు వేసే ఉద్యోగులకు వివరంగా తెలపాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి వసంతరాయుడు అన్నారు. శనివారం వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ వేయించేందుకు అవసరమైన పోలింగ్ కేంద్రాల సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన వసంతరాయుడు మాట్లాడుతూ పార్లమెంటు ఓటు వేశాక అసెంబ్లీ ఓటు ఇవ్వాలని సూచించారు. వేమూరు ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి మండలానికి ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు వేమూరులో బాపట్ల రేపల్లె నియోజకవర్గాల పరిధిలో ఓటు ఉన్న ఉద్యోగులు ఆయా నియోజకవర్గ హెడ్ క్వార్టర్‌లో ఓటు వేయాలన్నారు. బాపట్ల జిల్లాలో పని చేస్తూ ఇతర జిల్లాల్లో ఓట్లు ఉన్న వారు బాపట్ల హెడ్ క్వార్టర్‌లో ఓటు వేయాలన్నారు. అక్కడ వేసిన ఓట్లన్నీ నియోజకవర్గాలుగా విడదీసి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు తహసీల్దార్లు రిసోర్స్ పర్సన్స్ వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, శ్రీనివాసరావు, దేవిడ్లు శిక్షణ ఇచ్చారు. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ కేంద్రాలకు సంబంధించిన 15 బృందాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్‌కు గాయాలు

కొల్లూరు, ఏప్రిల్ 27 : ట్రాక్టర్ అదుపు తప్పడంతో డ్రైవర్ గాయపడిన ఘటన శనివారం మధ్యాహ్నం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కిష్కిందపాలెం గ్రామానికి చెందిన గుంటూరు కార్తీక్ అలియాస్ సన్ని చిన్నపులివర్రుకు చెందిన మాతంగి సురేష్‌కు సంబంధించిన ట్రాక్టర్‌కు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో వెల్లటూరు నుంచి జువ్వలపాలెం ట్రాక్టర్ తీసుకెళుతుండగా అదుపు తప్పి కరెంట్ పోల్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ తన సీటులో నుంచి జారి పడటంతో ట్రాక్టర్ టైర్ అతనిపై ఎక్కింది. ఈ ఘటనలో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే అతనిని 108 అంబులెన్స్ చికిత్స నిమిత్తం తెనాలిలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అమృతలూరు, ఏప్రిల్ 27: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ నాంచారయ్య తెలిపారు. 33 కేవీ లైన్‌లో అత్యవసర మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.


రేపల్లె.. సమస్యల.. వలయం


పేటేరు రోడ్డులోని తాగునీటి కోసం పీపాలను ఏర్పాటు చేసుకున్న ప్రజలు


రైల్వేస్టేషన్ పక్క బజారులో కుళ్లిపోయిన వ్యర్థాలు, పేరుకుపోయిన చెత్తాచెదారం


28వవార్డులో గుర్రపుడెక్క ఉండటంతో మురుగునీరు పారుదల కాని ప్రధాన డ్రెయిన్


24వవార్డు నేతాజీనగర్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడుకుపోయిన ప్రధాన డ్రెయిన్


నీటి మట్టం తగ్గిన అరవపల్లి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్

- వ్యర్థాలు, గుర్రపుడెక్కతో పూడుకుపోయిన డ్రెయిన్లు
- చెత్తా చెదారంతో రహదారులు దర్శనం
- బీటలు వారిన సీసీ రోడ్లు
- తాగునీటి కోసం పట్టణ ప్రజలు ఇక్కట్లు

రేపల్లె, ఏప్రిల్ 27: పురపాలక శాఖ అధికారులు, పాలకులు రేపల్లె పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామంటూ ప్రకటనలు చేస్తున్నారే తప్పా ఆచరణలో సాధ్యమైన పరిస్థితి లేదు. పురపాలకసంఘం సమస్యల నిలయంలో కొట్టుమిట్టాడుతుంది. వేసవిలో ప్రజలకు తాగునీరు అందక ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ప్రధాన డ్రెయిన్‌లో వ్యర్థాలతో పూరుకుపోయి ఉండటంతో మురుగునీరు పారుదల కాక దోమల బెడద పెరిగిపోయి విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటం, అధికారులు దృష్టిసారించకపోవటంతో పట్టణంలోని చెత్తాచెదారం ఎత్తకపోవటంతో రహదారులు నిండిపోతూ కుళ్ళిన వ్యర్థాలతో దుర్వాసన వెదజల్లుతున్నా మున్సిపల్ అధికారులు, పాలకులు పట్టించుకున్న పరిస్థితి లేదు.

వ్యర్థాలతో డ్రెయిన్‌లు..

పట్టణంలో ప్రధాన డ్రెయిన్ అన్ని గుర్రపు డెక్క, ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడుకుపోవటంతో మురుగునీరు పారుదలకాక పట్టణవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాజేష్ థియేటర్ రహదారి ఆర్‌కే మోడల్ స్కూల్ రహదారిలోని, డొంకరోడ్డులోని డ్రెయిన్‌లు వ్యర్థాలతో పూడుకుపోయి మురుగునీరు పారుదల అయ్యే పరిస్థితి లేదు. 24వవార్డు నేతాజీనగర్‌లోని ప్రధాన రహదారి ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడుకుపోవటం 28వవార్డులో ప్రధాన డ్రెయిన్ గుర్రపు డెక్కతో పూడుకుపోయింది. 13వవార్డులోని ఉప్పూడి డ్రెయిన్ల ప్లాస్టిక్ వ్యర్థాలు, గుర్రపు డెక్క నాచు విపరీతంగా పెరిగిపోవటంతో డ్రెయినేజీలు ఎక్కడికక్కడ మురుగునీరు పారుదల కాని పరిస్థితి నెలకొంది. ఆయా వార్డు ప్రజలు మున్సిపల్ అధికారులకు మురుగునీరు పారుదల కాక దోమలు విపరీతంగా పెరిగి విషజ్వరాల బారిన పడుతున్నారని తెలిపిన పట్టించుకున్న దాఖలాలు లేవు.

బీటలు వారిన రహదారులు...

పట్టణంలో సీసీ రహదారులు బీటలు వాలి రాకపోకలకు తీవ్ర ఆటంకం కలగటంతో పాటు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఏబీఆర్ డిగ్రీ కళాశాల పక్కరోడ్డు, ఇసుకపల్లి గ్రంథాలయం నుంచి వేపాళమ్మ చెరువువరకు 22వవార్డు యాదవ బజార్ రహదారి, 3వవార్డులోని అరవపల్లి రోడ్డు, పాత పట్నంలోని పెనుమూడి రోడ్డు భారీ గుంతలు ఏర్పడటం సీసీ రోడ్ల మధ్య బాగానికి బీటలు వాలటం, గుంతలు ఏర్పడటంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఆటంకానికి ఎదురవుతూ ప్రమాదాలకు గురౌవుతున్నారు.

తాగునీటి కోసం పట్టణ వాసులు ఇక్కట్లు...

వేసవి కావటంతో అరవపల్లి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్‌లో నీరు అడుగంటటంతో పట్టణ వాసులకు రెండు పూటలా సమృద్ధిగా తాగునీరు అందించలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పలు మార్లు 28, 1వవార్డు ప్రజలు తాగునీరు అందటం లేదంటూ ధర్నాలు నిర్వహించారు. మున్సిపల్ అధికారులు మాత్రం తాగు నీరు అందిస్తామని హామీలు ఇచ్చారే తప్పా నేటికి రెండు పూటలా తాగునీరు అందించిన పరిస్థితి లేదు. పట్టణంలోని 28, 1, 2, 3వార్డుల్లో ఒక్క పూట కూడా తాగునీరు రావటం లేదు. ట్యాంకర్ల ద్వారా రోజు విడిచి రోజు అందిస్తురన్నారని, చేసేది లేక నిత్యం రెండుపూటలా 20లీటర్ల క్యాన్లు రూ.60తో మూడు క్యాన్లు కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొందంటూ పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. 16, 17, 18, 19, 20వార్డుల్లో ఒక్కపూట కూడా తాగునీరు అందటం లేదంటూ పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో నీరు అడుగంటటంతో ఒక్కపూట అరగంట మాత్రమే నీటిని అందిస్తూ చేతులు దులుపుకొంటున్నారు. వేసవిలో ముందస్తుగా తాగునీటి కొరత కోసం ప్రత్యేక బోర్లు ఏర్పాట్లు చేసి గతంలో తాగునీరు అందించేవారు. ఈ ఏడాది ఆ పరిస్థితి కూడా లేదు.

పట్టణంలో పారిశుధ్యం అధ్వానం...

రహదారుల మీద చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లటంతో ప్రజలు ముక్కుమూసుకుని వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. చర్యలు తీసుకోవాల్సిన పారిశుద్ధ్య అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రకాశం రోడ్డులో శంకర్ విలాస్ హోటల్ సమీపంలో డెస్టబిన్‌లో చెత్తాచెదారం పేరుకుపోయింది. ఇండియన్ బ్యాంక్ రోడ్డులో ప్లాస్టిక్ వ్యర్థాలు కుళ్ళిపోయిన వ్యర్థపదార్థాలతో దుర్వాసన వెదజల్లుతూ రహదారిపైకి వచ్చింది. రైల్వేస్టేషన్ పక్కరోడ్డులో చెత్తాచెదారం పేరుకుపోయింది. ఓపెన్ థియేటర్‌ఎదురు ఇసుకపల్లి ఎస్‌బీఐ సమీపంలో, అయోవా హైస్కూల్ చివర విపరీతంగా వ్యర్థాలు పేరుకుపోయాయి. పురపాలక సంఘానికి కార్మికులు పుష్కలంగా ఉన్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటంతోనే ఈ చెత్తా చెదారాన్ని తొలగించటం లేదంటూ పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల నేపథ్యం కావటంతో సిబ్బంది కొరత అంటూ అధికారులు తెలుపుతున్నారు.

సామాన్యులపై పన్నుల భారం



వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలో అంతా మోసమే. సామాన్య ప్రజలపై పన్నుల భారం మోపి నష్ట పరుస్తున్నారు. 12వవార్డు ఉప్పూడి రోడ్డులో ఇంటినెం.10/13/8లో గల ఇంటికి గతంలో రూ.1678 ఇంటి పన్ను కట్టేవారమని, ప్రస్తుతం దానిని 15శాతం పెంచారు. అడ్డగోలుగా రూ.2,554 కట్టాలంటూ డిమాండ్ నోటీసులు అందిస్తున్నారు. ఒక్కసారిగా రూ.876 అధికంగా ఇంటిపన్ను పెంచారు. సామాన్య ప్రజలు ఒక్కసారిగా పెంచిన పన్ను ఎలా కడతారు.

- సజ్జా ప్రసాద్, రేపల్లె


22వ వార్డులో సీసీ రహదారి మధ్యకు బీటలు వారి ఛిద్రమైన దుస్థితి


బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూంలను పరిశీలిస్తున్న పరిశీలకుడు పరిమళసింగ్, కలెక్టర్ రంజిత్‌బాషా

ఎన్నికలు పారదర్శకంగా జరగాలి

- స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలి
- అధికారులతో ఎన్నికల పరిశీలకుడు పరిమళసింగ్

బాపట్ల, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా జరగాలని పరిశీలకుడు, ఐఏఎస్ పరిమళసింగ్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, రిటర్నింగ్, నోడల్ అధికారులతో శనివారం కలెక్టరేట్‌లో ఆయన సమావేశమయ్యారు. మే 13న జరిగే ఎన్నికలను సమర్థంగా నిర్వహించడానికి అధికారులంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా నిబంధనల ప్రకారం పరిష్కరించే విధంగా సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఎవరికైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులతో మాట్లాడి నివృత్తి చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో సాధారణ పరిశీలకులు కాజన్‌సింగ్, పరిశీలకులు అయ్యప్ప, అనహయ్య, స్వప్నిల్, డీఆర్వో సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు ఆయన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంలను పరిశీలించారు.

సమర్థంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాలు


కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్, ఏఎస్పీ విఠలేశ్వర్.

బాపట్ల, ఏప్రిల్ 27: పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశించారు. పోలీసు అధికారులతో శనివారం ఆయన జూమ్‌యాప్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి, సమర్థ్ మొబైల్ యాప్ గురించి వివరించారు. కోడ్ అతిక్రమించిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని చెప్పారు. చెక్‌పోస్ట్‌ల వద్ద ఎస్ఎస్‌టీ బృందాల విధులను సంబంధిత పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలు, లైటింగ్ కేంద్రం చుట్టూ ప్రహరీ, బారికేడ్ల ఏర్పాటుపై ఎస్‌హెచ్‌వోలకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో ఏఎస్పీ విఠలేశ్వర్, క్రైమ్ డీఎస్పీ జగదీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేసేందుకు చర్యలు

పిట్టలవానిపాలెం, కర్లపాలెం: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు ఏఎస్పీ విఠలేశ్వర్ తెలిపారు. శనివారం పిట్టలవానిపాలెం, కర్లపాలెం మండలాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. చందోలు, ఖాజీపాలెం, కప్పలవారిపాలెం, పిట్టువారిపాలెం, పాతనందాయపాలెం గ్రామాల్లోని పోలింగ కేంద్రాల వద్ద ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ రోజున అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట బాపట్ల డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్ఐలు అనీల్‌కుమార్, జనార్ధన్ తదితరులు ఉన్నారు.

వారసులొచ్చారు

- ఎన్నికల బరిలో రాజకీయ వారసులు
- మాజీ మంత్రుల తనయులు, కుటుంబ సభ్యులు



గుంటూరు, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): రాజకీయ చైతన్యానికి మారుపేరుగా ఉన్న గుంటూరు జిల్లాలో ఈ దఫా సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభ, శాసనసభలకు పలువురు వారసులు బరిలోకి దిగారు. దీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉన్న సీనియర్ నేతలు తమ పిల్లలు, కుటుంబ సభ్యులను చట్టసభలకు పంపాలని ప్రయత్నిస్తున్నారు. ఆయా కుటుంబాల నుంచి రాజకీయాల్లోకి వచ్చిన యువనేతలు ఇప్పటికే చట్టసభల్లో ప్రవేశించిన వారు కొంతమంది ఉండగా మరికొంత మంది ఈ ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. జిల్లాలో ఆయా నియోజకవర్గాల్లో బరిలో ఉన్న వారసుల వివరాలు ఇలా ఉన్నాయి..

నారా చంద్రబాబు - లోకేశ్

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు లోకేశ్ ఈ ఎన్నికల్లో మరోసారి మంగళగిరి నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో వైసీపీ గాలిలో లోకేశ్ ఓటమి పాలైనా నియోజకవర్గాన్ని విస్మరించకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి వారి మన్ననలు పొందారు. ఈ దఫా భారీ మెజార్టీతో గెలుపొందడానికి ఆయన శ్రమిస్తున్నారు. లోకేశ్ గతంలో ఎమ్మెల్సీగా, రాష్ట్రమంత్రిగా కొనసాగారు. చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా చంద్రగిరి, కుప్పం నుంచి ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా, టీడీపీ రాష్ట్ర, జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు వారసుడు లోకేష్ రెండోసారి చట్ట సభలకు పోటీ చేస్తున్నారు.

నాదెండ్ల భాస్కరరావు - మనోహర్

నాదెండ్ల భాస్కరరావు జిల్లాలోని వేమూరు, తెనాలి నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా చేశారు. నెల రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగారు. నాదెండ్ల తనయుడు మనోహర్ 2004, 2009లో తెనాలి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ చివరి స్పీకర్‌గా కొనసాగారు. 2014 ఎన్నికల్లో మనోహర్ కాంగ్రెస్, 2019లో జనసేన తరఫున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈ దఫా ఎన్‌డీఏ కూటమి మద్దతుతో జనసేన తరుపున పోటీకి దిగారు.

అన్నాబత్తుని సత్యనారాయణ - శివకుమార్

అన్నాబత్తుని సత్యన్నారాయణ తెనాలి మున్సిపల్ ఛైర్మన్‌గా, శాసనసభ్యునిగా, మంత్రిగా టీడీపీ తరఫున పనిచేశారు. సత్యనారాయణ 1983, 85లో టీడీపీ ఎమ్మెల్యేగా తెనాలిలో గెలుపొందారు. ఆయన 1984 - 85లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆయన తనయుడు శివకుమార్ 2014లో పోటీ చేసి ఓడిపోయినా గత 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఈసారి కూడా ఆయనే తిరిగి బరిలోకి దిగారు.

ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి - నరేంద్రకుమార్

పొన్నూరులో 1983, 85లో ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి టీడీపీ శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. ఆయన 1988 - 89లో రాష్ట్ర రెవెన్యూ మంత్రిగా పనిచేశారు. సుదీర్ఘకాలం సంగం డెయిరీ ఛైర్మన్‌గా కొనసాగారు. 1989లో రెవెన్యూ మంత్రిగా పోటీ చేసి ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. 1994 ఎన్నికల ముందు రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందారు. దీంతో తనయుడు నరేంద్రకుమార్ 1994 - 2014 వరకు ఐదుసార్లు ఇక్కడ పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. నరేంద్రకుమార్ గత 2019 ఎన్నికల్లో ఓడిపోయారు. ఈ దఫా టీడీపీ అభ్యర్థిగా ఆయనే బరిలోకి దిగారు. ఈ విధంగా దూళిపాళ్ళ కుంటుంబం 1983 నుంచి పొన్నూరులో అసెంబ్లీకి పోటీ చేస్తూనే ఉంది.

ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు - కిలారి రోశయ్య

వైసీపీ ఎమ్మెల్సీ, ఆ పార్టీ శాసనమండలి ఫ్లోర్ లీడర్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అల్లుడు కిలారి రోశయ్య గత 2019 ఎన్నికల్లో పొన్నూరు నుంచి వైసీపీ అభ్యర్థిగా గెలుపొందారు. అంతకు ముందు 2009లో తెనాలి పీఆర్‌పీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలయ్యారు. ఈ దఫా గుంటూరు లోక్‌సభ సభ్యుడిగా వైసీపీ తరఫున పోటీ చేస్తున్నారు. ఉమ్మారెడ్డి 1985లో బాపట్ల ఎమ్మెల్యేగా, 1991, 1999 తెనాలి, 1996 బాపట్ల నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1996 - 1998లో కేంద్రమంత్రిగా పని చేశారు.

కోన ప్రభాకరరావు - రఘుపతి

బాపట్లలో హ్యాట్రిక్ సాధించిన కోన ప్రభాకరరావు తనయుడు సిట్టింగ్ ఎమ్మెల్యే రఘుపతి ఈ ఎన్నికల్లో బాపట్లలోని వైసీపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నారు. కోన ప్రభాకరరావు రాష్ట్ర మంత్రిగా, గవర్నర్‌గా, పీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు. రఘుపతి 2009లో బాపట్లలో కాంగ్రెస్ రెబల్‌గా పోటీ చేసి ఓడిపోయారు. 2014, 19లో వైసీపీ అభ్యర్థిగా గెలుపొందిన రఘుపతి తిరిగి ఈ ఎన్నికల్లో మరలా పోటీలో ఉన్నారు.

కాసు కృష్ణారెడ్డి - మహేష్‌రెడ్డి

మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి తనయుడు మహేష్‌రెడ్డి ఈ ఎన్నికల్లో మరోసారి గురజాల నుంచి వైసీపీ అభ్యర్థిగా అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఆయన ఇక్కడి నుంచే ఎమ్మెల్యేగా గెలుపొందారు. కృష్ణారెడ్డి నరసరావుపేట ఎంపీగా, ఎమ్మెల్యేగా కొనసాగారు. మూడు సార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేశారు.

అనగాని భగవంతరావు - సత్యప్రసాద్

మాజీ మంత్రి దివంగత అనగాని భగవంతరావు కుమారుడు సిట్టింగ్ ఎమ్మెల్యే సత్యప్రసాద్ రేపల్లె నుంచి మరోసారి బరిలోకి దిగారు. భగవంతరావు కూచినపూడి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా పనిచేశారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత సత్యప్రసాద్ 2009లో రేపల్లెలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి మోపిదేవి వెంకటరమణపై ఓడిపోయారు. 2014, 19లో గెలుపొందిన సత్యప్రసాద్ మరోసారి గెలుపొంది హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తున్నారు.

ముస్తఫా - నూరి ఫాతిమా


2014, 19లో వరుసగా రెండుసార్లు మొహమ్మద్ ముస్తఫా వైసీపీ తరఫున గుంటూరు తూర్పు నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఆయన తన రాజకీయ వారుసురాలిగా కుమార్తె నూరి ఫాతిమాని తెర పైకి తీసుకొచ్చారు. ఆమెకు గుంటూరు తూర్పు వైసీపీ టిక్కెట్ ఇప్పించి ప్రప్రథమంగా ఎన్నికల బరిలో దింపారు.


జూలకంటి దుర్గాంబ - బ్రహ్మరెడ్డి

రాజకీయ నేపథ్యం కలిగిన జూలకంటి కుటుంబంలో 1999లో జూలకంటి దుర్గాంబ మాచర్లలో టీడీపీ తరుపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004లో ఆమె తన రాజకీయ వారసుడిగా బ్రహ్మరెడ్డిని పోటీ చేయించగా ఆయన ఓటమి పాలయ్యారు. 2009లోనూ బ్రహ్మరెడ్డి ఓడిపోయారు. అయితే ఆయన్ని తిరిగి మాచర్ల నియోజకవర్గానికి టీడీపీ ఇన్‌చార్జ్‌గా చంద్రబాబు నియమించిన తర్వాత క్యాడర్‌లో రెట్టించిన ఉత్సాహం వచ్చింది. దాంతో ఈ దఫా బ్రహ్మరెడ్డినే టీడీపీ బరిలోకి దింపింది.

తొలి స్పీకర్‌లు.. ఇక్కడి వారే

- ఆంధ్రప్రదేశ్ తొలి స్పీకర్ నల్లపాటి
- నవ్యాంధ్రప్రదేశ్ తొలి స్పీకర్ డాక్టర్ కోడెల


నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి


డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నరసరావుపేట, ఏప్రిల్27: పల్నాడు జిల్లా నేతలకు అరుదైన గౌరవం దక్కింది. ఆంధ్రరాష్ట్ర తొలి స్పీకరుగా నల్లపాటి వెంకట్రామయ్య చౌదరి, నవ్యాంధ్రప్రదేశ్ తొలి స్పీకర్‌గా డాక్టర్ కోడె ల శివప్రసాదరావు పనిచేశారు. 1955లో ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ శాసనసభకు నరస రావుపేట న్యాయవాది నల్లపాటి వెంకట్రామయ్య తొలి స్పీకర్‌గా పనిచేశారు. నల్లపాటి నరసరావుపేట అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఆయన ఎన్నికయ్యారు. 1952లో జరిగిన ఎన్నికల్లో కేఎంపీపీ అభ్యర్థిగా పోటీచేసిన నల్లపాటి కాంగ్రెస్ అభ్యర్థి కేవీ రెడ్డిపై విజయం సాధించారు. 1955లో జరి గిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీచేసి సీపీఐ అభ్యర్థి కే రంగా రావుపై గెలుపొందారు. వరు సగా రెండోసారి ఎన్నికైన వెంకట్రామయ్య చౌదరిని శాసనసభాపతిగా ఎన్నుకొన్నారు.

నవ్యాంధ్ర తొలి శాసన సభాపతిగా 2014లో డాక్టర్ కోడెల శివప్రసాదరావును ఎన్నుకున్నారు. ఆయన ఐదేళ్లపాటు స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారు. స్పీకర్‌గా పలు కార్యక్రమాలను నిర్వహించి అయన ప్రత్యేక గుర్తింపు సాధించారు. డాక్టర్ కోడెల ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక య్యారు. తెలుగుదేశం ఆవిర్భావంతో పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు పిలుపుతో ప్రత్యక్ష రాజకీ యాల్లోకి అడుగుడిన కోడెల అనతి కాలంతోనే రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడిగా ఎదిగారు. 1983, 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో వరుసగా నరసరావు పేట నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004, 2209 ఎన్నికల్లో నరసరావుపేట నుంచి పోటీ చేసి ఓటమిని చవిచూసిన కోడెల 2014లో సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయ నను నవ్యాంధ్ర తొలి శాసనసభాపతి పదవి వరించింది. స్పీకర్‌గా సమర్థంగా విధులు నిర్వహించిన నేతగా గుర్తింపు పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం హోంశాఖ వంటి కీలక మంత్రి పదవులను అయన అలంకరించారు.

రేపటితో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగింపు

- గుంటూరు లోక్‌సభకు రాష్ట్రంలోనే అత్యధికంగా నామినేషన్ల దాఖలు

గుంటూరు, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో కీలకమైన నామినేషన్ల ఘట్టం సోమవారం సాయంత్రంతో ముగియనుంది. ఇప్పటికే అభ్యర్థుల నామినేషన్ల దాఖలు, అధికారుల స్క్రూటినీ ముగిశాయి. ఇక చివరిదైన నామినేషన్ల ఉపసంహరణ సోమవారం సాయంత్రం 3 గంటలకు ముగియనుంది. ఆలోపు ఎవరైతే రిటర్నింగ్ అధికారి కార్యాలయం ప్రాంగణంలోకి చేరుకుంటారో వారివి మాత్రమే నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశం కల్పిస్తారు. ఆ తర్వాత బరిలో ఉన్న తుది అభ్యర్థుల పేర్లతో జాబితాలు విడుదల చేస్తారు. అలానే గుర్తుల కేటాయింపు కూడా పూర్తి చేస్తారు. అనంతరం బ్యాలెట్ పేపర్ ముద్రణకు పంపుతారు. కాగా రాష్ట్రంలోనే గుంటూరు లోక్‌సభ స్థానానికి అత్యధికంగా 47 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు సీఈవో ముఖేష్‌కుమార్ మీనా ప్రకటించారు. కాగా వారిలో 13 నామినేషన్లను తిరస్కరించిన అనంతరం ఇంకా 34 మంది బరిలో ఉన్నారు వీరిలో ఎంతమంది తమ నామినేషన్లను సోమవారం సాయంత్రం లోపు ఉపసంహరించుకుంటారో చూడాలి. దానిని బట్టే పోలింగ్‌కు ఒక బ్యాలెట్ యూనిట్ వినియోగించాలా... అదనంగా మరికొన్ని జోడించాలా అనేది నిర్ణయమౌతుంది. అలానే జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు కలిపి 181 మంది నామినేషన్లు దాఖలు చేయగా వారిలో 40 మందివి తిరస్కరించారు. ప్రస్తుతానికి 141 మంది పోటీలో ఉన్నారు. వీరిలో ఎంతమంది నామినేషన్లను ఉపసంహరించుకుంటారో సోమవారం సాయంత్రంతో తేలిపోతుంది.

విజయానికి కృషి చేయండి

- టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి
- ఇంకొల్లులో 60 కుటుంబాలు చేరిక

ఇంకొల్లు, ఏప్రిల్ 25 : ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. ఇంకొల్లులో శనివారం మండుటెండలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ వీడి బారీగా టీడీపీలో చేరారు. వారికి ఏలూరి కండువాలు వేసి ఆహ్వానించారు. వైసీపీ వైఫల్యాల కారణంగానే పార్టీని వీడినట్లు చెప్పారు. టీడీపీ కూటమి అధికారంలోకి వస్తేనే అందరికీ సంక్షేమ ఫలాలు సమానంగా అందుతాయని వారు పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, డాక్టర్ శ్యాంసుందరరావు ఆధ్వర్యంలో ఇంకొల్లు స్టాలిన్‌పేటకు చెందిన మాదిగలు, నాయీ బ్రాహ్మణులు, ముస్లింలు పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరారు. అందరూ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. స్టాలిన్‌పేటకు చెందిన సుమారు 20 కుటుంబాలు వారు వలేరు చిట్టి, ఏజర్ల జాను, గాబ్రియేలు, సురేష్, మరియమ్మ, అరుణ, పల్లపాటి సుధీర్, రాజేష్, నాయీబ్రాహ్మణులు 18 కుటుంబాల వారు వేటపాలెం శివ, వెంకటరమణ, శ్రీను, కోటి, అంజనేయులు, నాగేశ్వరరావు తదితరులు, ముస్లింలు 15 కుటుంబాలు ఏలూరి సమక్షంలో శనివారం సైకిలెక్కారు. కొణికి గ్రామానికి చెందిన బండి రాఘవరావు, రామూర్తి, మురళీకృష్ణ, దావులూరి రామాంజనేయులు, గుద్దేటి శ్రీనివాసరావు తదితరులు పార్టీలో చేరారు. అనంతరం సాయిబాబా గుడిలో ఇంకొల్లుకు చెందిన మహిళలు ఏలూరి గెలుపును ఆకాంక్షించి హనుమాన్‌చాలీసా చేస్తుండగా వారిని ఏలూరి అభినందించారు. ఏలూరి సాయిబాబా, తటాకాంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేసారు. కార్యక్రమంలో జనసేనపార్టీ పర్చూరు ఇన్‌చార్జి పెదపూడి విజయకుమార్, నాయుడు హనుమంతరావు, డాక్టర్ శ్యాం, పాలేరు రామకృష్ణ, వీరగంధం, వెంకట్రావు, యడ్లూరి ప్రసాద్, వలేరు మార్క్, కొల్లూరి శివాజీ, ఎంపీటీసీ సభ్యుడు బుడే, బాబర్‌బాషా, మీరావలి, వెంకటనారాయణ, కొల్లూరి గౌతమ్, కొల్లూరి రాంబాబు, సాంబయ్య వెంకట్రావు, శ్రీను టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


వైసీపీని వీడి టీడీపీలో చేరిన స్టాలిన్‌పేటవాసులతో ఎమ్మెల్యే ఏలూరి

ఇటీవల ప్రమాదంలో గాయపడిన ఇంకొల్లుకు చెందిన లోకేష్ నుపరామర్శించారు. ముస్లిం కాలనీలో ప్రచారం నిర్వహించారు.


ఏలూరి మద్దతు తెలుపుతున్న ఎంఎస్పీ, ఎంఆర్‌పీఎస్ నాయకులు

జగన్ అంతం..మాదిగల పంతం

ఏలూరికి ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్‌ల మద్దతు

పర్చూరు, ఏప్రిల్ 27 : టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావుకు శనివారం బాపట్ల జిల్లా ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఇసు కదర్శిలోని క్యాంప్ కార్యాలయంలో సంఘ నాయకులు ఎమ్మెల్యే ఏలూరిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అంతం.. మాదిగల పంతం.. అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి పూర్తి ఇస్తున్నట్లు తెలిపారు. పర్చూరు నియోజకవర్గంలోని మాదిగలంతా ఏకతాటిపై నిలబడి జగన్‌ను గద్దె దింపాలన్నారు. ఏ లూరి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎంఎస్పీ అధ్యక్షుడు దుండంగుట్ల లక్ష్మీనరసయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దుడ్డు వందనం మాదిగతోపాటు, టీడీపీ బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బేతపూడి సురేష్, జిల్లా నాయకులు జనరాజుపల్లి సుబ్బారావు, పల్లెపోగు నాని, తాళ్లూరి బెన్నియ, గానుగపాటి సురేంద్ర, ఉసురుపాటి సురేష్, మందం కిషోర్, నేలపాటి బాబు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి మేనిఫెస్టో పచ్చి అబద్ధం

- నవరత్నాలతో నయవంచన
- మళ్లీ పథకాలను నమ్మి మోసపోవద్దు
- టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి

మేదరమెట్ల, ఏప్రిల్ 27 : జగన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో పచ్చి అబద్ధాలదని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం మండలంలో ని రావినూతలల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం ని ర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గొట్టిపాటి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైసీపీ మేనిఫెస్టో ఒత్తి అంకెల గారడీ, అబద్ధాలదని అన్నారు. గత ఎన్నికల్లో నవరత్నాల పథకాలతో వచ్చిన జగన్‌రెడ్డి ఐదేళ్లలో నవమోసాలతో నయవంచనకు పాల్పడ్డారని గొట్టిపాటి ధ్వజమెత్తారు. మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమవుతున్నారన్నారు. వైసీపీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పదెపదె మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను దోచుకోవాలని లక్ష్యంతో మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు. గతంలో అమ్మఒడికి ఇచ్చిన మొత్తంలో రూ.2వేలు కోత పెట్టారన్నారు. రైతు భరోసా రూ.13,500 ఇస్తామని చెప్పి మోసం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ మొత్తాలను పెంచుతున్నట్లు ప్రకటించ డం మరోసారి మోసగించేందుకేనన్నారు. టీడీపీ, వైసీపీ మేనిఫెస్టోను, వాస్తవాలను ప్రజలు గుర్తిం చాలన్నారు. మద్యం నిషేధం చేసి ఓట్లు అడిగేందుకు వస్తానని చెప్పిన జగన్‌రెడ్డి నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు న్నారన్నారు. ఐదేళ్లలో 9 సార్లు కంరెంట్ చార్జీలను పెంచారన్నారు. నిరుద్యోగులకు మెగా డీఎస్సీ విషయంలో మడమ తిప్పారన్నారు. అన్ని రం గాలలో రాష్ట్రాన్ని అధో గతి పాలు చేశారన్నారు. సాగు, తాగు నీరు, రోడ్లు, రవాణా సదుపాయాల కల్పనలో ఘోరంగా విఫలమయ్యారని దుయ్య బట్టారు. ఎక్కడా రోడ్లు వేసిన పాపాన పోలేద న్నారు. ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ నిధులను దారి మళ్లించి ఆ వర్గాలను నిండా ముంచారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలు, దోపిడీ, అవినీతి పాలనతో సర్వనాశనం చేశారన్నారు. మరోసారి ఓటు వేసి ప్రజలు తప్పు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వడ్డీ లేని రుణం, రూ.4వేల పింఛన్ వంటి పథకాలతో పేదలకు మే లు చేకూరుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని, టీడీపీ కూటమి అ భ్యర్థులను అఖండ మెజా ర్టీతో గెలిపించి అసెంబ్లీకు పంపాలని గొట్టిపాటి విజ్ఞప్తి చే శారు. రావినూతలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు, మ హిళలు పాల్గొన్నారు.


రావినూతలలో గొట్టిపాటికి దిష్టి తీస్తున్న మహిళలు


పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

వైసీపీని చిత్తుగా ఓడించండి

అద్దంకి : ఓటు అనే ఆయుధంతో మే 13న జరిగే ఎన్నికలలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెట్టిన వైసీపీని చిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలపాలని గొట్టిపాటి కమల్‌కిషోర్ (బాబీ) అన్నారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా సోదరుని కుమారుడు కమల్‌కిషోర్ శనివారం మండలంలోని కొమ్మినేనివారిపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ సూపర్‌సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు కలిగే లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు వెల్లలచెరువు హనుమంతరావు, మిన్నెకంటి రామారావు, రాధ, ఏల్చూరి శ్రీనివాసరావు, వెల్లలచెరువు సత్యం, చింతల సుబ్బారావు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న బాబీ


ప్రచారం నిర్వహిస్తున్న హర్షవర్ధన్

ఒక్కచాన్స్‌తో రాష్ట్రం సర్వనాశనం

ఇంటింటి ప్రచారంలో హర్షవర్ధన్

అద్దంకి, ఏప్రిల్ 27 : ఒక్కచాన్స్‌తో జగన్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని రంగాలలో సర్వనాశం అయిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ అన్నారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా హర్షవర్ధన్ శనివారం అద్దంకి పట్టణంలోని 4, 5 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి మినీ మానిఫెస్టోను వివరిస్తూ టీడీపీకి ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా గొట్టిపాటిని, ఎంపీ అభ్యర్థిగా కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రూ.85 కోట్లతో పనులు ప్రారంభిస్తే వైసీపీ దానిని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. దీంతో ఎన్నడూ లేని విధంగా తాగునీటి సమస్య తలెత్తిందన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే గొట్టిపాటిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కాకాని అశోక్, కుందారపు రామారావు, గార్లపాటి శ్రీనివాసరావు, మాగులూరి గోపి, వడ్డవల్లి పూర్ణచం ద్రరావు, రామిశెట్టి రవి పాల్గొన్నారు.

ఉరుసు వేడుకలో పాల్గొన్న ఏలూరి


దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, ఏప్రిల్ 27 : టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు ఉరుసు వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం అర్ధరాతిర మార్టూరులో కొణిదెన రోడ్డులో దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ఏడాది మార్టూరు గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని అల్లాను వేడుకున్నారు. ఏర్పాట్లను పరిశీలించిన ఏలూరి కమిటీ సభ్యులను అభినందించారు.పీర్ల చావిడి నుంచి గంధంను గుర్రంపై ఊరేగింపుగా ఫాతేహ నిర్వహించారు. భక్తులు గంధాన్ని తీసుకొని స్వామివారికి విరాళాలను అందజేశారు. శనివారం వేకువజామున గంధం ఊరేగింపు కార్యక్రమం ముగిసింది. మతపెద్దలు, కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రంగుమారిన నీరు రాకుండా అడ్డుకట్ట



స్కవర్ ద్వారా మురుగునీటి తొలగింపును పరిశీలిస్తున్న కమిషనర్

అద్దంకి, ఏప్రిల్ 27 : అద్దంకి పట్టణంలో కొళాయిల ద్వారా రంగుమారిన నీరు సరఫరా కాకుండా చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. ఆంధ్రజ్యోతిలో శనివారం ప్రచురితమైన కథనంపై మున్సిపల్ అధికారులు స్పందించారు. అద్దంకి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న ట్యాంక్ పరిధిలో రంగు మారిన నీరు సరఫరా అవుతున్నందున నివారణ చర్యలు చేపట్టారు. రంగు మారిన నీరు సరఫరా అవుతున్న పైప్ లైన్లలో పేరుకు పోయిన మట్టిని బయటకు పెట్టేందుకు ఆయా ప్రాంతాలలో పైప్‌లైన్లకు స్కవర్ చేసినట్లు తెలిపారు. గుండ్లకమ్మ నదిలో ఊటబావులను, అద్దంకిలో స్కవర్ చేస్తున్న పైప్‌లైన్‌లను మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ శనివారం పరిశీలించారు. కొద్ది రోజులుగా నీటి సరఫరాకు కొంత మేర అంతరాయం ఏర్పడిందని, ఆదివారం నుంచి యథావిధిగా నీటి సరఫరా జరుగుతుందని ఆయన తెలిపారు.

వైసీపీ కోసం ఉపాధి సిబ్బంది ప్రచారం

ఓటు వేయాలని కూలీలపై ఒత్తిడి : ఎంపీడీవోకు టీడీపీ నేతల ఫిర్యాదు

మార్టూరు, ఏప్రిల్ 27 : మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి పనులను చేస్తున్న కూలీలను వైసీపీ పార్టీకి ఓటు వేయాలని కొంతమంది ఉపాధి సిబ్బంది ప్రచారం చేస్తున్నారంటూ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో టీడీపీ మండల నాయకులు ఫిర్యాదు చేశారు. ఉపాధి కూలీలు వారికి ఇష్టం వచ్చిన వారికి ఓటు వేసుకునే హక్కు ఉంటుందన్నారు. అంతేగాని వారిని వైసీపీకి ఓటు వేయాల్సిందిగా కొందరు సిబ్బంది ఒత్తిడి చేయడంపై విచారణ చేపట్టాలని నాయకులు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు.

కూటమి గెలుపు..అభివృద్ధికి మలుపు

ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య

చీరాల, ఏప్రిల్ 27 : నియోజకవర్గంలో కూటమి గెలుపు.. అభివృద్ధికి మలుపు అని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. కూటమితో సుపరిపాలన అందుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని, తదుగుణంగా అందరం సమిష్టి కృషితో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కొండయ్య పిలుపునిచ్చారు. శనివారం రోటరీ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన బీజేపీ ఆత్మీయ సమావేశంలో కొండయ్య, ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్ కుమార్తె రమ్య, డాక్టర్ సజ్జా హేమత ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకతను వి వరించారు. సూపర్‌సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్‌తో ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. చీరాల నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులు, తమను ప్రజలు ఎన్నుకునేందుకు చూపుతున్న ఆసక్తి మనకు సానుకూల అంశాలన్నారు. ఈ క్రమంలో ఓటు వేసే వరకూ కూటమి పార్టీల ఓటర్లతో పాటు, తటస్థులు మనతో కలిసి ప్రయాణించేలా చైతన్యవంతుల్ని చేయాలన్నారు. ఈ సందర్భంగా కొండయ్యను ఎమ్మెల్యే అభ్యర్థిగా, కృష్ణప్రసాద్‌ను ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని తీర్మానం చేశారు. అనంతరం అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, బీజేపీ నాయకులు మువ్వల వెంకటరమణారావు, ప్రముఖ న్యాయవాది బండారుపల్లి హేమంత్‌కుమార్, నాసిక మణికుమార్, కాకర్ల వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు మామిడాల శ్రీనివాసరావు, కారంపూడి పద్మిని, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బీజేపీ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య

కొత్తపేటలో కూటమి ఇంటింటి ప్రచారం

కొత్తపేట(చీరాల), ఏప్రిల్ 27 : టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని ముప్పేట నిర్వహిస్తున్నారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య రోజువారీ సమావేశాలు, సమాలోచనలతో పాటు ఆత్మీయ సమావేశాలు, ఇంటింటి ప్రచారంలో జోరుగా తిరుగుతున్నారు. ఆయన కుమారులు గౌరీఅమర్‌నాథ్, మహేంద్రనాథ్ మరో వైపు, కొండయ్య కుమార్తె శివనారాయణదేవి, కోడలు స్పందన ఇంకో వైపు నాయకులు, కార్యకర్తలను కలుపుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. అందుకు సానుకూల స్పందన వస్తోంది. ఇదిలావుంటే కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా ఎవరివంతు బాధ్యతగా వారు ఒక ప్రణాళిక ప్రకారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సూపర్‌సిక్స్ పథకాల ప్రయోజనం, బీసీ డిక్లరేషన్‌తో అదనపు పొందే అవకాశాలు, ప్రయోజనాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేస్తూ వివరిస్తున్నారు. ఆ క్రమంలో శనివారం కొత్తపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు మధుబాబు, తేలప్రోలు నాగేశ్వరరావు, రమణయ్య, శంభుప్రసాద్, సుభాన్‌రెడ్డి, రామారావు, లక్ష్మీకాంత్, రాఘవరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారం చేస్తున్న కూటమి శ్రేణులు

కొండయ్యకు రామన్నపేట మాజీ సర్పంచ్ దంపతుల మద్దతు

వేటపాలెం(చీరాల), ఏప్రిల్ 27 : మండలంలోని రామన్నపేట పంచాయితీ మాజీ సర్పంచ్ బట్టా అనంతలక్ష్మి, లీలానందప్రసాద్ దంపతులను శనివారం టీడీపీ కూటమి అభ్యర్థి ఎం.ఎం కొండయ్య కలిశారు. ఈ సందర్భంగా లీలానందప్రసాద్ దంపతులు తవవంతు మద్దతు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణపై కొంతసేపు మాట్లాడారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ సజ్జా హేమలత, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డేటా నాగేశ్వరరావు, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షుడు బొగ్గుల పార్థసారధి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆగిన సాగర్ జలాలు

మార్టూరు, ఏప్రిల్ 27 : రెండవ దఫా వచ్చిన సాగర్ జలాలు శుక్రవారం రాత్రితో ఆగిపోయాయి. కోనంకి సబ్ డివిజన్ పరిధిలో మార్టూరు, పర్చూరు, కారంచేడు, యద్దన పూడి, ఇంకొల్లు మండలాల్లో 68 మంచి నీటి చెరువులు ఉండగా, వాటిలో 58 చెరువులకు నీళ్ల చేరినట్లు ఎన్నెస్పీ అధికారులు చెప్తున్నారు. వాస్తవంగా మొదటి దఫా సాగర్ జలాలు వచ్చినపుడు కేవలం రెండు మూడు రోజులు మాత్రమే సాగర్ జలాలు వ చ్చాయి. దాంతో కోనంకి సబ్ డివిజన్ పరిధిలోని చాలా చెరువులకు నీళ్ల చేరలేదు. ఈ నెల 21 నుంచి రెండవ దఫా సాగర్ జలాలు చేరడంతో చాలా చెరువులకు నీళ్ల చేరినట్లు అధికారులు చెప్తున్నారు. చెరువులకు పూర్తి స్థాయిలో కాకపోయినప్పటికీ ప్రతి చెరువుకు ఎంతో కొంత సాగర్ జలాలు చేరినట్లు అధికారులు తెలిపారు. మార్టూరు మండలంలో మేజర్ పంచాయతీ మార్టూరు చెరువుకు మాత్రం 50 శాతం సాగర్ జలాలు చేరాయి. దాంతో ఈ వేసవి కాలంలో జూన్ వరకు గ్రామంలో తాగునీటికి ఇబ్బంది ఉండదని పంచాయతీ అధికారులు చెప్తున్నారు.

అద్దంకి డివిజన్ ఈఈ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కోనంకి డీఈ స్వామి నాయక్ పర్యవేక్షణలో చెరువులకు సాగర్ జలాలు చేరడంపై సిబ్బంది చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలావుండగా మండలంలో ద్రోణాదుల మేజర్, నూతల పాడు మైనర్, రాజుపాలెం మేజర్ తదితర కాలు వలో చిల్లచెట్లు తూటుకాడ తదితర వ్యర్థాలు ఉండడంతో చాలా చోట్ల సాగర్ జలాలు సక్రమంగా దిగువకు చేరలేదని రైతులు చెప్తున్నారు.

మహిళ మెడలో బంగారు గొలుసు అపహరణ

- బైక్‌పై అడ్డగించి గాయపరిచి చోరీకి పాల్పడిన దుండగులు
- గత నెలలో యువకుడిని కొట్టి చోరీ - వరుస ఘటనలతో ప్రజలు బెంబేలు

పర్చూరు, ఏప్రిల్ 27 : ద్విచక్రవాహనంపై వస్తున్న దంపతులపై దాడిచేసి గాయపరిచి మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసును అపహరించి పరారైన సంఘటన శుక్రవారం రాత్రి పర్చూరు - చీరాల ఆర్అండ్‌బీ రహదారిలో, స్థానిక పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో జరిగింది.

బాధితులు తెలిపిన సమాచారం మేరకు పర్చూరుకు చెందిన గాదే రాజేష్ తన భార్యతో కలసి చీరాల నుంచి పర్చూరు వస్తుండగా ఇద్దరు యువకులు బైక్‌ను ఢీకొట్టి గాయపరిచి చోరీకి పాల్పడ్డారు. ఇదే రహదారిలో పర్చూరు నుంచి రెవెన్యూ కార్యాలయంలో విధులు ముగించుకొని కారంచేడు వైపు వెళుతున్న వీఆర్వోను అడ్డగించి అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్‌తో దుండగులు పరారైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత నెలలో వాడరేవు - పిడుగురాళ్ల రహదారిలోని స్థానిక దర్గా సమీపంలోని ఓ వెంచర్‌లో బహిర్భూమికి వెళ్లిన పర్చూరుకు చెందిన ఆకుల మధుబాబు అనే యువకుడునిపై దాడిచేసి గాయపరచి అతని వద్ద ఉన్న రూ.40వేల నగదు, సెల్‌ఫోన్‌తోపాటు, బైక్‌తో పరారయ్యారు. అదేరోజు రాత్రి వంట పని ముగించుకొని పర్చూరు నుంచి చిలకలూరిపేట వెళుతున్న దంపతులపై దాడిచేసి గాయపరిచి నగదుతో దుండగులు పరారయ్యారు. దీనికి సంబంధించి బాధితులు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చోరీలకు సంబంధించి వరుసగా దాడులు చోటుచేసుకోవడంతో ప్రజలు రాత్రి సమయాల్లో ప్రయాణాలు సాగించాలంటే ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో దారి దోపిడీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సందట్లో సడేమియా...

ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ఎన్నికల విధుల్లో ఉన్నారు. దీన్ని అదునుగా తీసుకున్న దుండగులు యథేచ్ఛగా చోరీలకు పాల్పడుతున్నారు. ఇలా దాడి చేసి గాయపరిచి చోరీలకు పాల్పడుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

బెల్ట్‌షాప్‌లో 128 మద్యం బాటిళ్లు సీజ్

కాకాని మద్యం షాప్‌లో కొనుగోలు

సేల్స్‌మన్‌పై కేసు

అద్దంకి, ఏప్రిల్ 27 : ఎన్నికల సమయంలో బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు జోరందుకున్నాయి. దీంతో ఎస్ఈబీ అధికారుల దాడులలో కుప్పలు కుప్పలుగా మద్యం బాటిల్లు పట్టుబడుతున్నాయి. మండలంలోని కలవకూరు లో శనివారం ఎస్ఈబీ ఎస్ఐ సైమన్ ఆధ్వర్యంలో దాడులు చేయగా తన్నీరు బ్రహ్మయ్య వద్ద 128 మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. ఈ బాటిళ్లను పల్నాడు జిల్లా కాకానిలోని ప్రభుత్వ మద్యం దుకాణంలో సేల్స్‌మన్ బాబుల్‌రెడ్డి వద్ద కొనుగోలు చేసినట్లు బ్రహ్మయ్య చెప్పడంతో బ్రహ్మయ్యతో పాటు బాబుల్‌రెడ్డి లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.


అధికారులు స్వాధీనం చేసుకున్న బాటిళ్లు


క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన విద్యార్థులు

శ్రీహర్షిణి క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన విద్యార్థులు

మార్టూరు, ఏప్రిల్ 27 : మార్టూరులోని శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాల డిగ్రీ విద్యార్థులు 28 మంది శనివారం జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికయ్యారు. వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు అర్హత సాధించిన వారిని కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ అభినందించారు. చదువుతో పాటు ఉపాధి అవకాశాల పట్ల అవగాహనతో విద్యార్థులకు బోధన అందించడమే లక్ష్యంగా కళాశాలలో ఉపాధ్యాయులు నిరంతరం తపనతో కృషి చేస్తుంటారని, విద్యార్థులు వాటిని సద్వినియోగపరచుకోవాలన్నారు. వారికి ఏడాదికి రూ.2 లక్షల నుంచి రూ.3లక్షలు వరకు వేతనం ఉంటుందని, కష్టపడి పని చేస్తూ, కంపెనీ అభివృద్ధికి పాటుపడే వారికి, ఉన్నత స్థాయికి ఎదగాలనే వారికి కళా శాలలో ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం ఆంజనేయులు లెక్చరర్లు జీ లక్ష్మీనారాయణ, టీ సురేష్, ఎస్కే నాగూర్, ఆచారి పాల్గొన్నారు.

మసాచు సెట్స్ వర్సిటీ ఎన్నికలో పంగులూరు విద్యార్థి

విద్యార్థి సంఘ అధ్యక్షునిగా ఎన్నిక



పంగులూరు, ఏప్రిల్ 27 : అమెరికాలోని వర్సిటీలో జరిగిన ఇండయన్ విద్యార్థి సంఘ ఎన్నికలలో పంగులూరు విద్యార్థి బాచిన రోహిత్ శ్రీ సాయి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. యూనివర్శిటీ ఆఫ్ మసాచుసెట్స్ లోవెల్ మసాచుసెట్స్ రాష్ట్రంలో ఉంది. అమెరికాలోని ఈ వర్సిటీలో నిర్వహించిన ఇండియన్ స్టూడెంట్స్ అసోషియేషన్ ఎన్నికలో 75 శాతం ఓట్లు సాధించి అధ్యక్షునిగా బాచిన రోహిత్ ఎంపికయ్యారు. రోహిత్ పంగులూరుకు చెందిన హైకోర్టు న్యా యవాది బాచిన హనుమంతరావు కుమారుడు. బాచిన హనమంతరావు ప్ర స్తుతం కేంద్ర ప్రభుత్వ అడ్వకేట్‌గా ఏపీ హైకోర్టులో విధులు నిర్వహిస్తున్నారు. పంగులూరుకు చెందిన విద్యార్థి అమెరికా వర్సిటీ అధ్యక్షునిగా ఎంపికావడంపట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

మంచినీటి సరఫరాకు తాత్కాలిక అంతరాయం

చీరాలటౌన్, ఏప్రిల్ 27 : చీరాల పరిధిలోని దండుబాట పంపింగ్ మెయిన్‌కు లీకే జీ ఏర్పడిన కారణంగా తాగునీటి సరఫరాకు ఆదివారం తాత్కాలిక అంతరాయం ఏర్పడినట్లు మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి తెలిపారు. ఈ అంతరాయం జాలమ్మ వాటర్ ట్యాంక్ (వైకుంఠపురం, విఠల్‌నగర్), బాయ్స్ హైస్కూల్‌లోని వాటర్ ట్యాంకు (పాపరాజుతోట, బోస్‌నగర్, స్వర్ణ రోడ్డు), గొల్లపాలెంలోని వాటర్ ట్యాంకు (గంజిపాలెం, ఉడ్‌నగర్, గొల్లపాలెం) కారంచేడు గేటు సెంటర్ వాటర్ ట్యాంకు(ఉజిలీపేట, హరిప్రసాద్‌నగర్) ప్రాంతాలకు ఉంటుందని మరమ్మతుల అనంతరం సోమవారం యథా విధిగా తాగునీరు అందుబాటులో ఉంటుందని కమిషనర్ తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

నట చక్రవర్తి రాజనాల

అద్దంకిటౌన్, ఏప్రిల్ 27 : తెలుగులో నాలుగు దశాబ్దాలపాటు 400లకు పైగా సినిమాల్లో ప్రతి నాయకుడుగా ఎన్నో గొప్ప పాత్రలకు పెట్టినదే పేరుగా రాజనాల పేరుగాంచారని, ఆయన నట చక్రవర్తి అని పలువురు వక్తలు కొనియాడారు. శనివారం ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో చిన్ని శాంతయ్య పిచ్చమ్మ సేవా సదన్‌లో పుట్టంరాజు శంకరరావు కళావేదికపై ప్రతిభా మూర్తుల సభ ధర్మవరపు హరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రతిభమూర్తులైన సినీనటులు రాజనాల కాశేశ్వరరావు గురించి సీహెచ్ నారాయణరావు, రేలంగి వెంకట రామయ్య గురించి ఆర్‌వీ రాఘవరావు ప్రసంగించారు. ముందుగా రాజనాల, రేలంగి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుడు ఎస్ఎల్ఎన్ ప్రసాద్ కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించారు. కార్యక్రమంలో అన్నమనేని వెంకట్రావు, త్రిమూర్తులు, దికవార్‌దత్తు, పీసీహెచ్ కోటయ్య, లేవి ప్రసాద్, దేవపాలన, చంద్రమౌళి, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.


ప్రతిభామూర్తుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సభ్యులు